


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE


సంపుటి : 8 | సంచిక : 306 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | సోమవారం 11 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై కాంగ్రెస్ కసరత్తు

- భాగస్వామ్య పక్షాలతో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే సంప్రదింపులు
- అభ్యర్థి పేరుపై ఏకాభిప్రాయం కోసం మంతనాలు
- నేడు హోటల్ తాజ్‌లో ఇండియా కూటమి ఎంపీలకు ఖర్గే విందు

5



## భారత వృద్ధిని ఓర్వడం లేదు

- భారత్ సూపర్ పవర్‌గా మారడాన్ని ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు
- ట్రంప్‌ను ఉద్దేశిస్తూ కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు
- రక్షణ రంగంలో దేశం స్వయం సమృద్ధి సాధించిందని వెల్లడి

# టాప్-3 దిశగా.. భారత్

- దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా పురోగతి.. ట్రంప్‌కు మోదీ పరోక్ష కౌంటర్
- ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక భారత్ సాంకేతికత, మేకిన్ ఇండియా
- ప్రపంచంతో పోటీపడడమే కాదు.. నాయకత్వం కూడా వహించాలి: మోదీ
- బెంగళూరు మెట్రో ఫేజ్-3కు శంకుస్థాపన.. ఎల్లో లైన్ సేవలు షురూ
- 3 వందేభారత్ రైళ్లు జాతికి అంకితం
- మెట్రోలో విద్యార్థులతో మోదీ ముచ్చట



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

భారత ఆర్థిక వ్యవస్థను 'డెడ్ ఎకానమీ' అంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన విమర్శలకు ప్రధాని మోదీ పరోక్షంగా స్పందించారు. ప్రపంచంలో టాప్-3 ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగే దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోందని కౌంటర్ ఇచ్చారు. సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే స్ఫూర్తి నుంచి ఈ వేగం వచ్చిందన్నారు. స్పష్టమైన ఉద్దేశం, నిజాయితీ ప్రయత్నాలతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఆదివారం బెంగళూరులో మెట్రో ఫేజ్-3 పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగ సభలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక భారత సాంకేతిక పరిజ్ఞానం, మేక్ ఇన్ ఇండియా శక్తి దాగున్నాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం తొలిసారి సరికొత్త భారత్‌ను - మిగతా 2లో

## మన ఆదాయం పెరిగింది!



- సగానికి తగ్గిన అల్ప ఆదాయ దేశాల సంఖ్య
- రెండింతలకుపైగా పెరిగిన సంపన్న దేశాలు
- వెల్లడించిన ప్రపంచ బ్యాంక్ 1987%-%2024 లెక్కలు
- 2007లో 'దిగువ మధ్య ఆదాయ దేశం'గా భారత్
- అంతవరకు 'అల్పాదాయ దేశాల' జాబితాలో..

5



## వ్యవస్థల నిర్వీర్యంతో ప్రజాస్వామ్యం అపహాస్యం

- పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికలో టీడీపీ గూండాగిరి
- ఘోర పరాజయం తప్పదని అక్రమ కేసులకు తెరతీసిన వైనం.. పోలీసు వ్యవస్థ ద్వారా బెదిరింపులు, ప్రలోభాలు
- వందలాది మందిపై బైండోవర్, తప్పుడు కేసులు
- టీడీపీ మూక దాడుల్లో బాధితులు 50 మందిపైనే రివర్స్‌లో ఎస్సీ, ఎస్టీ తప్పుడు కేసులు
- పులివెందులలో అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించారంటూ మరో 150 మందిపై కేసు

2లో

# అప్రజాస్వామిక, అరాచకవాది చంద్రబాబు



- రౌడీ రాజకీయాలు తప్ప ప్రజల అభిమానాన్ని, మనసును గెలుచుకోలేరు
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మండిపాటు
- కుట్రలు, దౌర్జన్యాలు, దాడులు, అబద్ధాలు, మోసాలు, వెన్నుపోట్లతో కుర్చీ లాక్కుంటారు
- ఇందుకు పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికల్లో బరితెగింపే సాక్ష్యం
- చంద్రబాబు అడుగులకు మడుగులొత్తే కొందరు అధికారులు, పోలీసులతో ముఠా ఏర్పాటు
- టీడీపీ అరాచక గ్యాంగ్‌లతో కలిసి చేసే దారుణాలతో ఉప ఎన్నికలను హైజాక్ చేసే కుట్ర
- ఇదివరకెన్నడూ లేని విధంగా వందలాది మంది వైఎస్సార్‌సీపీ నేతల బైండోవర్

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

చంద్రబాబు అనే వ్యక్తి ఒక అప్రజాస్వామిక, అరాచక వాది అని.. రౌడీ రాజకీయాలు తప్ప ప్రజల అభిమానాన్ని, ప్రజల మనసును గెలుచుకుని రాజకీయాలు చేయరని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కుట్రలు చేసి, దాడులు, దౌర్జన్యాలు చేసి, అబద్ధాలు చెప్పి, మోసాలు చేసి, వెన్నుపోట్లు పొడిచి కుర్చీని లాక్కోవాలని చూస్తున్నారనడానికి మరోమారు మన కళ్లెదుటే రుజువులు కనిపిస్తున్నాయంటూ దెప్పి పొడిచారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాల ఉప - మిగతా 2లో





## 13న అల్పపీడనం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎండ తీవ్రత కారణంగా తీవ్ర అనిశ్చితి నెలకొనడం, సముద్రం నుంచి తేమగాలులు భూ ఉపరితలంపైకి రావడంతో నైరుతి రుతుపవనాలు మోస్తరుగా కదులుతున్నాయి. దీంతో శనివారం రాయలసీమలో అనేకచోట్ల, కోస్తాలో పలుచోట్ల కురిసిన వర్షాలు ఆదివారం కూడా కొనసాగాయి. ఉదయం నుంచి - మిగతా 2లో

# కంప్యూటర్ తెరపైనే 'రాజధాని ప్లాట్లు'

- లేఅవుట్లు అభివృద్ధి చేయని అధికారులు.. 2016లోనే రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు
- రెండేళ్లలోనే లే అవుట్ల అభివృద్ధికి హామీ.. 2025 వచ్చినా నేటికీ నెరవేరని వైనం
- లెవెలింగ్ లేదు, రోడ్లు, హద్దులూ లేవు.. మౌలిక సదుపాయాల కల్పన అసలే లేదు
- ఐదేళ్లు రాజధానిని అటకెక్కించిన జగన్.. కూటమి వచ్చి 15 నెలలైనా ప్లాట్లకు పాట్లే
- సీఎం దృష్టి సారించాలని రైతుల వినతి.. 2016 మే నెలలో అధికారులు చెప్పిన ప్రకారం..
- రాజధాని ప్రాంతంలో గ్రామాల వారీగా రిటర్నబుల్ ప్లాట్లకు లే అవుట్లు వేయాలి

2లో



# అప్రజాస్వామిక, అరాచకవాది చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ ఆయన చేస్తున్న నిస్సిగ్గు, బరితెగింపు రాజకీయాలే దీనికి సాక్ష్యాలు అంటూ ఎత్తిచూపారు. ముఖ్యమంత్రిగా తనకున్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగనీయకుండా, కుట్ర పూరితంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు, ఆయన అడుగులకు మడుగులొత్తే కొంత మంది అధికారులు, టీడీపీ అరాచక గ్యాంగులు, ఈ గ్యాంగులకు కొమ్ముకాసే మరికొంత మంది పోలీసులు.. వీరంతా ఒక ముఠాగా ఏర్పడి అక్కడి ఎన్నికను హైజాక్ చేయడానికి దుర్మార్గాలు, దారుణాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికల్లో చంద్రబాబు అమలు చేస్తున్న కుట్రపూరిత పన్నాగాన్ని సాక్ష్యాధారాలతో వివరిస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది మొదలు పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయి. వందల మంది వైఎస్సార్‌సీపీ నాయకులను, కార్యకర్తలను బైండోవర్ చేశారు. తమ జీవితంలో ఎప్పుడూ పోలీస్‌స్టేషన్ గడప తొక్కని వారిని, ఎలాంటి కేసులు లేని వారిని కూడా బైండోవర్ చేసి, వైఎస్సార్‌సీపీ తరఫున పని చేస్తున్న వారిని, ప్రచారం చేస్తున్న వారిని పోలీసులను ఉపయోగించుకుంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇది ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఎన్నికల్లో భయాన్ని నింపడానికి ఆగస్టు 5న పులివెందులలో ఓ వివాహానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ గ్యాంగులు దాడి చేశాయి. ఈ ఘటనలో అమరేష్ రెడ్డి, సైదాపురం సురేష్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. అడ్డుకోబోయిన పెళ్లి వారిని, శ్రీకాంత్, నాగేశ్, తన్మోహన్ రెడ్డి తదితరులపైనా దాడికి దిగారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున పని చేస్తే ఇలానే దాడులు చేస్తామంటూ హెచ్చరికగా దీనికి పాల్పడ్డారు. ఆగస్టు6న ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు వేల్పుల రామలింగారెడ్డిలను హత్య చేయడమే లక్ష్యంగా నల్లగొండువారిపల్లి వద్ద వారు ప్రయాణిస్తున్న కారుపై టీడీపీ గ్యాంగులు కర్రలు, రాళ్లు, రాడ్లతో దాడి చేసి, వీరిని తీవ్రంగా గాయపరిచారు. కారుని బద్దలు కొట్టారు. పెట్రోల్ పోసి ఆ కారుకు నిప్పంటించే ప్రయత్నం కూడా చేశారు. రమేష్ యాదవ్‌కు గాయాలుకాగా, తీవ్ర గాయాలతో రక్తం ఓడుతున్న వేల్పుల రామలింగారెడ్డిని ఆస్పత్రిలో చేర్పించారు. లా అండ్ ఆర్డర్ కాపాడాల్సిన పోలీసులు పూర్తిగా ప్రేక్షక పాత్ర వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులెవ్వరినీ పల్లెల్లో తిరగనీయకూడదని, ఒకవేళ అలా చేస్తే ఈ రకంగా దాడులు చేస్తామన్న సంకేతాలు ఇవ్వడానికే టీడీపీ గ్యాంగులతో ఈ దారుణాలకు ఒడిగట్టారు. తప్పు చేసిన వారిని అరెస్టులు చేయాల్సింది పోయి, ఆగస్టు 6వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు వైఎస్సార్‌సీపీ నాయకులపైనే తప్పుడు కేసు పెట్టారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రామలింగారెడ్డిపై దాడి చేసిన వారిలో ఒక్కరిని కూడా పోలీసులు అరెస్టు చేయకపోగా, జరగని ఘటనను జరిగినట్టుగా ఒక తప్పుడు ఫిర్యాదును సృష్టించి, దాని ఆధారంగా బాధితుడైన వేల్పుల రాము సహా మరో 50 మందిని నిందితులుగా పేర్కొంటూ ఎస్సీ, ఎస్టీ, హత్యాయత్నం కేసు పెట్టారు. ఈ తప్పుడు కేసును వాడుకుని, ఇప్పటికే పలు అరెస్టులు చేశారు. పోలింగ్ రోజున మరింత మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను నిర్బంధించే కుట్రను అమలు చేస్తున్నారు. ఆగస్టు 8న వైఎస్సార్‌సీపీకి చెందిన ఒక నాయకుడిని బెదిరించి, భయపెట్టి, ప్రలోభపెట్టి, తమ వైపునకు లాక్కుని, అలా పార్టీ మారిన వ్యక్తి నుంచి తప్పుడు ఫిర్యాదు తీసుకుని.. తప్పుడు కేసుపెట్టి, దాని ఆధారంగా వైఎస్సార్‌సీపీకి చెందిన రాఘవరెడ్డి, గంగాధరరెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకరరెడ్డిలకు నోటీసులు జారీ చేశారు. అధికార పార్టీతో చేతులు కలిపిన అధికారులు.. ఆగస్టు 8న వైఎస్సార్‌సీపీ ఓట్లను తగ్గించేందుకు పల్లెల పోలింగ్ బూత్‌లను ఆ గ్రామాల్లో కాకుండా పక్క గ్రామాలకు మార్చారు. ఓటు వేయాలంటే రెండు గ్రామాల ప్రజలు 2 కి.మీ, మరో రెండు గ్రామాల ప్రజలు 4 కి.మీ దూరం వెళ్లాల్సి ఉంటుంది. పులివెందుల జెడ్పీటీసీలో 10,601 ఓట్లు ఉంటే అందులో దాదాపు 4 వేల మంది ఓటర్లను, పక్కా వైఎస్సార్‌సీపీకి చెందిన గ్రామాలకు చెందిన వారిని ఈ రకంగా ఇబ్బంది పెడుతున్నారు.

వీళ్లు ఓటేయడానికి వెళ్లకుండా బెదిరించడం, భయపెట్టడం, భౌతిక దాడులకు దిగడం, ఓటు వేయనీయకుండా అడ్డుకుని, తద్వారా ఓటింగ్‌ను తగ్గించడం, బూత్‌లను ఆక్రమించుకుని రిగ్గింగ్‌కు పాల్పడటం.. ఈ మాదిరి చంద్రబాబు కుట్ర చేస్తున్నారు. (పోలింగ్ బూత్‌లను అడ్డగోలుగా ఎలా మార్చారన్నది టేబుల్‌లో పరిశీలించగలరు.) నల్లగొండువారిపల్లి వద్ద టీడీపీ గ్యాంగుల దాడిలో గాయపడ్డ వేల్పుల రామలింగారెడ్డిపైనే ఆగస్టు 8వ తేదీ రాత్రి ఎస్సీ, ఎస్టీ తప్పుడు కేసు పెట్టిన ఘటనలో 12 మందిని అరెస్టు చేశారు. ఇందులో కొంత మంది, ఆ ఘటన జరిగినట్టుగా పోలీసులు చెబుతున్న సమయంలో బైండోవర్ ప్రక్రియలో భాగంగా అదే పోలీస్ స్టేషన్లో, పోలీసుల సమక్షంలోనే ఉన్నారు. అయినా వారి మీద కూడా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. సాక్ష్యాలు, రుజువులు చూపించడంతో తప్పని పరిస్థితుల్లో పోలీసులు వీరిని వదిలి పెట్టాల్సి వచ్చింది. మిగిలిన 8 మందిని ఈ తప్పుడు కేసులో రిమాండ్‌కు తరలించారు. ఈ తప్పుడు కేసులోనే టీడీపీ వాళ్లు ఎవరు కోరితే వారిని నిర్బంధించే పనిలో పోలీసులు ఉన్నారు. విచిత్రం ఏంటంటే, టీడీపీ కండువా కప్పుకోగానే ఒకర్ని ఈ కేసులో నిందితుల జాబితా నుంచి తప్పించారు. ఎన్నికల పోలింగ్ రోజున ఓటింగ్ శాతం తగ్గించేందుకు, తాము చేసే దాడులు, దౌర్జన్యాలు, బూత్ ఆక్రమణలు, రిగ్గింగ్‌లు కనిపించకుండా ఉండేందుకు, అక్కడ వాస్తవాలేమీ బయటకు తెలియనీయకుండా ఉండేందుకు మీడియాను కట్టడి చేస్తున్నారు. వారిపైనా దాడులకు సిద్ధమవుతున్నారు. లైవ్ వాహనాలను, వాటికి సంబంధించిన కిట్లను ధ్వంసం చేయడానికి టీడీపీ గ్యాంగులు ఇప్పటికే తిరుగుతున్నాయి. అసలు ఇవి ప్రజాస్వామ్య ఎన్నికలు అని చెప్పుకునేందుకు సిగ్గుపడాలి. అయినా దేవుడి మీద, ప్రజల మీద నమ్మకం ఉంది. అంతిమంగా ధర్మమే గెలుస్తుంది.

# వ్యవస్థల నిర్వీర్యంతో ప్రజాస్వామ్యం అపహాస్యం

అమరావతి/కడప:

పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో ప్రజాస్వామ్యుయుతంగా గెలవడం అసాధ్యమని ఆదిలోనే గ్రహించిన సీఎం చంద్రబాబు తొక్కని అడ్డదారులు లేవు.. సామ దాన భేద దండోపాయాలను వాడిగా ప్రయోగించినా విజయం దరిదాపుల్లోకి కూడా చేరుకోలేకపోయామనే దుగ్ధతో అరాచకాలకు మరింతగా పదును పెట్టారు. కాలకేయులు.. పిండారీలు.. బందిపోట్లను మరిపించే గూండాలతో కూడిన టీడీపీ మూక, రౌడీ గ్యాంగ్‌కు కొమ్ముకాసే కొంత మంది పోలీసు అధికారులను ముఠాగా ఏర్పాటు చేసి, పోలింగ్ ప్రక్రియను హైజాక్ చేసే కుట్రకు తెర తీశారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, సానుభూతిపరులపై అత్యంత కిరాతకంగా పాశవికంగా దాడులు చేసి, దౌర్జన్యం చేసి పోలింగ్ శాతాన్ని తగ్గించడం%–% పోలింగ్ బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్ చేసుకోవడం, ఈ అరాచకకాండ బయటకు తెలియ నీయకుండా చేసేందుకు మీడియాను కూడా పోలీసులతోనే కట్టడి చేయిస్తున్నారు. దేశ చరిత్రలో ఒక జెడ్పీటీసీ ఉప ఎన్నికలో ఈ స్థాయిలో వికృత దాడులు, దౌర్జన్యాలు.. అధికార దుర్వినియోగానికి పాల్పుడిన దాఖలాలు లేవంటూ సీనియర్ రాజకీయ నేతలు నివ్వెరపోతున్నారు.



14 నెలల్లోనే టీడీపీ కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత వెల్లుమొత్తుతుండటం సీఎం చంద్రబాబును ఆందోళనకు గురిచేస్తోంది. ఈ క్రమంలోనే వైఎస్సార్ కడప జిల్లాలో పులివెందుల, అన్నమయ్య జిల్లాలో ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలకు ఉప ఎన్నిక నోటిఫికేషన్ వెలువడం.. ఆ రెండు స్థానాల్లో టీడీపీ ఘోర పరాజయం పొందడం ఖాయమని తాను నిర్వహించిన అంతర్గత సర్వేల్లో తేలి పోవడంతో సీఎం చంద్రబాబు విద్యార్థి దశ నుంచే అలవర్చుకున్న రౌడీ రాజకీయానికి మరింత పదునుపెట్టారు.

**అధికార దుర్వినియోగానికి పరాకాష్ట**

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలకు ఉప ఎన్నిక నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఆ మండలాల్లోనే వైఎస్సార్‌సీపీ కీలక నాయకులు, క్రియాశీలక కార్యకర్తలపై సీఎం చంద్రబాబు పోలీసులను ఉసిగొలిపి బైండోవర్ కేసులు పెట్టించారు. వందల కొద్దీ నాయకులు, కార్యకర్తలపై బైండోవర్ కేసులు పెట్టినా వైఎస్సార్‌సీపీ శ్రేణులు వెరకపోవడంతో.. కోట్ల కట్టలను వెదజల్లి ప్రలోభపెట్టి లొంగదీసుకోవడానికి ప్రయత్నించారు. ప్రలోభపర్వం కూడా బెడిసికొట్టడంతో దౌర్జన్యకాండకు తెరతీశారు. సీఎం చంద్రబాబు రచించిన పథకం మేరకు.. ఆగస్టు 5న పులివెందులలో ఓ పెళ్లికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ గూండాలు వికృతంగా దాడి చేశారు. ఆగస్టు 6న నల్లగొండువారిపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ, బీసీ నేత రమేష్ యాదవ్, పార్టీ నాయకుడు వేల్పుల రామలింగారెడ్డిలపై హత్యాయత్నం చేయించారు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులు ఈ దాడి కళ్లెదుటే జరుగుతున్నప్పటికీ ప్రేక్షక ప్రాత వహించారు. పోలీసులు అధికార టీడీపీకి ఏకపక్షంగా వత్తాసు పలుకుతుండటం అడుగడుగునా కనిపిస్తోంది. ఏకంగా డీజీపీ కనుసన్నల్లోనే పోలీసు వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయింది. అరాచకం, రౌడీయిజం, పోలింగ్ బూత్‌ల మార్పిడిపై వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిద్ర నటిస్తుండటం దుర్మార్గం.

**ఓటింగ్ క్యాప్చర్ లక్ష్యం**

అధికార టీడీపీ అడుగులకు మడుగులొత్తే అధికారులు వైఎస్సార్‌సీపీ ఓట్లను తగ్గించేందుకు గ్రామాల పోలింగ్ బూత్‌లను ఆ గ్రామాల్లో కాకుండా పక్క గ్రామాలకు మార్చారు. ఒక ఊరిలోని ఓటర్లు మరో ఊరికి వెళ్లి ఓటు వేసేలా సరికొత్తగా 'జంబ్లింగ్' విధానాన్ని తీసుకొచ్చి లబ్ధి పొందాలని కుట్ర చేస్తున్నారు. ఈ క్రమంలో ఆ గ్రామాల ప్రజలు ఓటేయడానికి వెళ్లనివ్వకుండా బెదిరించడం, భౌతికదాడులకు పాల్పడి భయపెట్టడం, తద్వారా పోలింగ్ శాతాన్ని తగ్గించడం, రిగ్గింగ్‌కు పాల్పడేందుకు పన్నాగం పన్నారు. మరోవైపు ప్రచారం ముగియడంతో టీడీపీ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడంపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా అధికార పార్టీ నేతలు గుంపగుత్తగా ఓట్లు కొనేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారు. ఇంత దారుణం జరుగుతుంటే సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహిస్తామని వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్, ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్‌లు ప్రకటించారు. ఇప్పటికే ఓటర్లు స్లిప్పులు 95 శాతం పంపిణీ చేశామని చెప్పారు. వాస్తవానికి స్లిప్పులు ఓటర్లకు చేరలేదు. ఎన్ని అక్రమాలు చేసినా విజయ సూచనలు ఏమాత్రం కనిపించక పోవడంతో అరెస్టులు, దౌర్జన్యాలపై టీడీపీ పెద్దలు దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా తప్పుడు ఫిర్యాదుతో నల్లగొండుగారిపల్లిలో జరిగిన దాడిలో బాధితులపైనే వేల్పుల రాము సహా 50 మందిపై రివర్స్‌లో ఏకంగా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. ఈ కేసును అడ్డుపెట్టుకుని.. పోలింగ్ రోజున వారంతా ఉండకుండా అరెస్టులకు ఉపక్రమించారు. తద్వారా పోలింగ్ ప్రక్రియను టీడీపీ గూండాలు హైజాక్ చేసేందుకు అనువైన పరిస్థితులను కల్పించేందుకు పోలీసులు కుట్ర చేస్తున్నారు. టీడీపీ నేతల దాడులకు నిరసనగా పులివెందులలో వైఎస్సార్‌సీపీ చేసిన శాంతి ర్యాలీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనంటూ మరో 150 మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగా పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గోటూరు చిన్నప్పలకు నోటీసు జారీ చేశారు. ఇంకా వైఎస్సార్‌సీపీ నేతల వేట కొనసాగుతూనే ఉంది.

సోమవారం రాత్రి లోగా టీడీపీ పెద్దలు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేసి స్వామిభక్తి చాటుకునే పనిలో కొంత మంది అధికారులు నిమగ్నమై ఉన్నారు. పోలింగ్ నాటికి వైఎస్సార్‌సీపీ క్రియాశీలక నేతలెవ్వరు బయట ఉండకుండా చేయాలనే లక్ష్యం మేరకు ఏకపక్ష చర్యలు తీవ్రతురమయ్యాయి. తద్వారా పూర్తిగా టీడీపీ అనుకూల ఓటింగ్‌కు రంగం సిద్ధం చేస్తున్నారు. పులివెందులలో ప్రజాస్వామ్యం ఇంతగా ఖూనీ కావడంపై.. వ్యవస్థలు నిర్వీర్యం కావడంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. పరిశీలకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 13న అల్పపీడనం



-మొదటిపేజీ తరువాయి

పిడుగులు, ఈదురుగాలులతో రాయలసీమ, కోస్తాలో వర్షాలు కురిశాయి. సాయంత్రం నుంచి రాత్రి వరకు పలుచోట్ల క్యుములోనింబస్ మేఘాలు ఆవరించడంతో వాతావరణం చల్లబడింది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు, అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయి. ఈ నెల 12వ తేదీ నుంచి కోస్తాలో వర్షాలు పెరగనున్నాయి. అదే రోజు బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించనుంది. దీని ప్రభావంతో 13న ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశాకు ఆనుకుని బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుంది. 12, 13 తేదీల్లో కోస్తాలో అక్కడక్కడా, 14, 15 తేదీల్లో భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. 16వ తేదీ వరకు వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది.

**ప్రకాశం బ్యారేజీకి పెరుగుతున్న వరద**

ప్రకాశం బ్యారేజీకి క్రమంగా వరద పెరుగుతోంది. తెలంగాణలో కురుస్తున్న వర్షాలతో బ్యారేజ్‌కు 67,346 క్యూసెక్కుల వరద వస్తోంది. దీంతో బ్యారేజ్ 60 గేట్లను అడుగు మేరకు ఎత్తి 43,500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల నుంచి 51,207 క్యూసెక్కులు, పాలేరు నుంచి 1,413, కీసర నుంచి 14,726 క్యూసెక్కుల వరద వస్తోంది. దీని నుంచి కృష్ణా తూర్పు డెల్టా పరిధిలోని కాల్వలకు 10,042 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ డెల్టాకు 6,908, గుంటూరు కెనాల్‌కు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సోమవారం ఉదయం నాటికి ఇన్‌ఫ్లో లక్ష క్యూసెక్కులకు చేరుతుందని సీడబ్ల్యూసీ ఫోర్‌కాస్ట్ విడుదల చేసింది.

**అనంతలో భారీ వర్షం..**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో శనివారం రాత్రి జోరు వాన కురిసింది. తాడిపత్రి మండలంలోని బుగ్గ సమీపాన తాడిపత్రి–నంద్యాల రోడ్డు తెగిపోవడంతో వాహన రాకపోకలు స్తంభించాయి. అధికారులు మరమ్మతులు చేపట్టి 4 గంటల తర్వాత రాకపోకలను పునరుద్ధరించారు. తాడిపత్రి మండలంలోని ఆవులతిప్పాయపల్లి సమీపాన వంకలో జీపు కొట్టుకుపోయింది. డ్రైవర్ ఒడ్డుకు చేరుకుని, ప్రాణాలు కాపాడుకున్నారు. అదే మండలంలోని ఆలూరు కోన రంగనాథస్వామి ఆలయ సమీపంలో తెల్లవారుజామున కురిసిన వర్షానికి కొండచరియలు విరగిపడడంతో ఆ బురదమట్టిలో వాహనాలు కూరుకుపోయాయి.

## కంప్యూటర్ తెరపైనే 'రాజధాని ప్లాట్లు'

అమరావతి

ఇల్లు కట్టాలంటే స్థలం ఉండాలి! రోడ్లు కావాలి. విద్యుత్ కనెక్షన్లు రావాలి. లేఅవుట్ వేసి అవసరమైన అన్ని మౌలిక వసతులూ కల్పించాలి. అవేవీ లేకుండా ఇల్లు కట్టుకోవడమెలా? ఇళ్లు లేనిచోట్ల అభివృద్ధి జరిగేదెలా? 'ప్రజా రాజధాని' కల సాకారమయ్యేదెలా? ప్రస్తుతం ఇదీ రాజధాని పరిస్థితి! 'అన్నీ చేసేయండి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడో చెప్పారు. కానీ... అధికారుల స్థాయిలో అడుగు ఒక్క అంగుళం కూడా ముందుకు పడటంలేదు. రాజధానిలో 'ప్లాటు' అంటే... ఇప్పటికీ కంప్యూటర్ తెరపై కనిపించే రంగు రంగుల చదరాలే! భూములు ఇచ్చిన రైతులు వాటిని చూసుకోవాల్సిందే. 69,700 రిటర్నబుల్ ప్లాట్స్ ఉండగా... వాటిలో చాలావరకు అప్పట్లోనే సరిహద్దు రాళ్లు పాతి వదిలేశారు. జగన్ హయాంలో ఆ రాళ్లు కూడా చెదిరిపోయాయి. రాజధాని రూపురేఖలు చెరిపివేసేందుకు ఉద్దేశపూర్వకంగానే సరిహద్దు రాళ్లను పీకేయించిన దాఖలాలూ ఉన్నాయి. వెరసి... ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ప్లాటు ఎక్కడున్నాయన్నది నిక్కచ్చిగా తెలుసుకోలేని పరిస్థితి.

**'రెండేళ్లు' అంటే ఎన్నేళ్లు?**

రాజధాని భూసమీకరణ నిబంధనల మేరకు భూములిచ్చిన రైతులకు 2016లోనే రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చారు. రెసిడెన్షియల్, కమర్షియల్... ఇలా వేర్వేరుగా ప్లాట్లు కేటాయించారు. రెండేళ్లలోనే నివాస ప్రాంతాల లే అవుట్‌లు వేస్తామని... సకల సదుపాయాలతో అభివృద్ధి చేస్తామని, ఆ ప్లాట్లలో చక్కగా ఇళ్లు కట్టుకోవచ్చునని 2016లోనే సీఆర్డీయే చెప్పింది. ఇలా హామీ ఇచ్చి, నమ్మకం కల్పించినందుకే రైతులు భూములు ఇచ్చారు. అధికారులు రైతుల నుంచి భూములు తీసుకోవడానికి అవసరమైన లాంఛనాలన్నీ పకడ్బందీగా పూర్తి చేశారు. కానీ... రైతులకు ఇచ్చిన మాట ప్రకారం లే అవుట్ల అభివృద్ధిని మాత్రం పక్కనపెట్టేశారు. రెండేళ్ల గడువు... 2018 దాటిపోయింది. 2019 కూడా పోయింది. ఇప్పుడు కూటమి సర్కారు అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటింది. లేఅవుట్ వేయడం కాదుకదా... కనీసం భూమిపై మార్కింగ్ కూడా చేయలేదు. భూములు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ రైతులకు ఇచ్చిన హామీల అమలులో చూపించలేకపోయారు.

**ఇప్పటికైనా ఏం మారింది...**

జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లు అమరావతి జీవన్మరణ సమస్యను ఎదుర్కొంది. రైతులు పోరుబాట పట్టారు. అమరావతికి రాష్ట్ర ప్రజలంతా బాసటగా నిలిచారు. జగన్‌ను ఇంటికి పంపి కూటమి సర్కారుకు పట్టంకట్టారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతుల ప్లాట్లలో లే అవుట్‌లను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాల్సింది. ఆరు నెలల్లోనే ఈ పని పూర్తయ్యేది. కానీ అధికారులు తమదైన శైలిలో కాలయాపన చేసుకుంటూ వస్తున్నారు. లే అవుట్‌ల అభివృద్ధి జరిగి, వాటిల్లో మౌలిక సదుపాయలు వచ్చిఉంటే... అక్కడ ఇళ్లు, గృహ సముదాయాలు వచ్చేవి. రాజధానిలో నివాసం కావాలనుకునే ఇతర ప్రాంతాల వారూ ఆ ప్లాట్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపేవారు. తద్వారా... లావాదేవీలు పెరిగేవి. రైతులకు ఆర్థిక లబ్ధితోపాటు... ప్రభుత్వానికీ ఆదాయం వచ్చేది. అసలు లేఅవుట్ లేకుండా అభివృద్ధి జరిగేదెలా?

**రైతులతో సమావేశమేదీ సీఎం సార్?**

అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని రైతులతో సమావేశం ఏర్పాటు చేస్తామని, వారి సమస్యలన్నీ శరవేగంగా పరిష్కరిస్తామని ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు చంద్రబాబు హామీ ఇచ్చారు. 2024 జూన్ 12న చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని రైతుల సమస్యలపై ఇప్పటికీ ఆయన రాజధాని రైతులను కలవలేదు. రైతులతో ఒక్కసారి సమావేశమైతే... క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుస్తాయి.

**పదేళ్లు కావొస్తున్నా...**

'అమరావతి ఇలా ఉంటుంది' అంటూ 2016లో డిజిటల్ మ్యాపులు, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఊరించారు. రాజధాని రైతులు వాటిని చూసే సంబరపడ్డారు. విషాదమేమిటంటే... ఇప్పటికి పదేళ్లు గడుస్తున్నా అవే రంగుల కలలు కొనసాగుతున్నాయి. రైతుల రిటర్నబుల్ ప్లాట్లకు లే అవుట్లే లేవు. అరాకొరా ఉన్నా వాటి ఆనవాళ్లు కనిపించవు. మధ్యలో జగన్ వచ్చి ఐదేళ్లు రాజధానిని ముంచేశారు. ఇప్పుడు... కూటమి సర్కారు వచ్చి 15 నెలలవుతున్నా ఈ విషయంలో ఏ పురోగతీ లేకపోవడం రైతులను తీవ్ర నిరాశకు, ఆవేదనకు గురిచేస్తోంది. అధికారులు మాత్రం తమదైన శైలిలో సాగదీసుకుంటూ పోతూనే ఉన్నారు. "రెండేళ్లలోనే ప్లాట్లను అభివృద్ధి చేస్తాం... 2018కి అంతా రెడీ అయిపోతాయి... ఇల్లు, అపార్ట్‌మెంట్ ఏమైనా కట్టుకోవచ్చు అని 2016లో చెప్పారు. 2019లో ప్రభుత్వం మారేదాకా ఎలాంటి మార్పులేదు.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

సోమవారం 11 ఆగస్టు 2025


www.viswamvoice.com

## కృష్ణవరం గ్రామదేవత మంట్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ శంకుస్థాపన
# మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ







**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామదేవత మంట్లమ్మ నూతన ఆలయ నిర్మాణం కొరకు ఆదివారం ఉదయం 10 గంటలకు కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, బోధి రెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో శంకుస్థాపన మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ హాజరై శంకుస్థాపన మహోత్సవం నిర్వహించారు. కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు వీరం రెడ్డి కాశి బాబు, వీరవరం సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ, తెలుగు యువత అధికార ప్రతినిధి బోదిరెడ్ల సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జి పాఠం శెట్టి మురళీకృష్ణ, కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, పాఠం శెట్టి రవి, మంచి కంటి శ్రీను, బొడ్డేటి సుమన్, సూరిశెట్టి వెంకట శివ, నక్కనదుర్గారావు, యడాలి రాంబాబు, భవనగిరి కాశీ విశ్వనాథ్, చెన్నం శెట్టి అర్జున్ రావు అధిక సంఖ్యలో కృష్ణవరం ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## కే గోపాలపురం లో 29 మందికి పి ఫోర్ విధానంలో ఇల్లు నిర్మించేందుకు ఏర్పాట్లు

**కే గోపాలపురంలో లబ్ధిదారులను ఎంపిక చేసిన అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్**



కాకినాడ జిల్లా గండేపల్లి మండలం కే గోపాలపురంలో గత 40 సంవత్సరాల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వం నిర్మించిన ఇల్లు శిధిలావస్థకు అవస్థకు చేరుకుని కూలిపోయే పరిస్థితిలో ఉండడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆ ఇళ్లను పరిశీలించి పి ఫోర్ విధానంలో నిర్మించేందుకు హామీ ఇవ్వడం అందులో భాగంగా ఆదివారం జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ స్వయంగా వెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఎస్టీలు 7, ఎస్సీలు 10, బీసీలు 12 మొత్తం 29 మందికి ఇల్లు నిర్మించేందుకు ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలియజేశారు. నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వం సూపర్ 6 హామీల్లో భాగంగా పి ఫోర్ పథకంలో వీరికి ఇల్లు నిర్మించేందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి జడ్పిటిసి పరిమి మంగతాయారు బాబు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబు, కే గోపాలపురం మాజీ సర్పంచ్ అవసరాల బాలసుబ్రమణ్యం, పీల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మురారి దుర్గమ్మ ఆలయానికి ప్రతి ఆదివారం భక్తుల రద్దీ

**హెచ్చరిక బోర్డులతో గండేపల్లి పోలీసులు అప్రమత్తం**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారి గ్రామంలో స్వయంభువుగా వెలిసిన దుర్గమ్మ ఆలయానికి ప్రతి ఆదివారం వందలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ కారణంగా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా గండేపల్లి పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జూదక్రీడలు, దొంగతనాలు, బహిరంగ మద్యపానం, పొగ త్రాగడం వంటి వాటికి ఆస్కారం లేకుండా పోలీస్ బీట్ నిర్వహిస్తున్నారు. అదనంగా, "పొగ త్రాగరాదు", "జూదక్రీడల జోలికి వెళ్లవద్దు", "బహిరంగ మద్యపానం నిషేధం" వంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు జగ్గంపేట సి.ఐ. వై.ఆర్.కె. శ్రీనివాస్ తెలిపారు.

## ఎన్టీఆర్ కాంశ్య విగ్రహావిష్కరణకి భారీగా తరలిరండి

**కాజులూరు మండల టీడీపీ ఉపాధ్యక్షులు గుబ్బల నాగేంద్ర కుమార్**



**విశ్వం వాయిస్ న్యూస్ కాజులూరు** రామచంద్రపురం పట్టణం పసలపూడి బైపాస్ జంక్షన్ వద్ద రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కాంశ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గ కూటమి కార్యకర్తలు నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కాజులూరు మండల టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుబ్బల నాగేంద్ర కుమార్ కోరారు. కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో మండల దళిత యూత్ నాయకులు రాగం పోలరాజు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానంతో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ కాంశ్య విగ్రహావిష్కరణకు టీడీపీ నాయకులు, ప్రముఖ సినీ హీరో నారా రోహిత్ ముఖ్యతిధిగా హాజరుకానున్నారని నాగేంద్ర వివరించారు. ఎన్టీఆర్ కాంశ్య విగ్రహావిష్కరణ నారా రోహిత్ చేతుల మీదుగా జరగనుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సూదికొండ రాముడు, సీహెచ్ వివి సత్యనారాయణ, మండల టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొక్కా రాజు, గ్రామ టీడీపీ ఉపాధ్యక్షుడు మేడిశెట్టి వీరబాబు, గ్రామ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యరకం నాగేశ్వరావు, టీడీపీ యువనాయకుడు సూదికొండ వివి సత్యనారాయణ మూర్తి, పింద్రాల బాలాజీ, తదితరులు పాల్గొన్నారు

## రోడ్లు పై మద్యం సేవించేవారిపై చర్యలు తీసుకోవాలని పోలిస్ అధికారులు ఆదేశాలు :ఎమ్మెల్యే గొల్లపల్లి


**యానాం, విశ్వం వాయిస్:** యానాం పట్టణ పరిధిలో మరియు బై పాస్ ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించేవారినిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా మద్యం దుకాణాల ఎదురుగా మద్యం సేవించే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఏ దుకాణం ముందు మద్యం సేవిస్తున్నారో, అక్కడ జరిగిన ఘటనలకు పూర్తి బాధ్యత ఆ దుకాణం యాజమాన్యం వహించాల్సివస్తుందని, ముందుగా వారిపై కేసు నమోదు చేసి ఆపై దర్యాప్తు చేయాలని తెలిపారు. ఈ సమస్యలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాలని ఆదేశాలు జారీచేశారు. ముఖ్యంగా యువత అధిక శాతం మంది మద్యం మత్తుకు బానిసలుగా మారి విచక్షణ కోల్పోతున్నారని అదే సమయంలో చిన్న చిన్న గొడవలు కాస్త పెద్దవై తీవ్రమైన పరిణామాలకు దారితిస్తుందని, అదేవిధంగా బైకుల మీద సైలెన్సర్ తీసి వేంగంగా వెళ్తున్నవారు, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. యువత మద్యం సేవించి వేగంగా బైకులు మిద వెళ్తూ వారి ప్రాణాలుమీదకు తెచ్చుకుంటున్నారని ఎంతో మంది తల్లిదండ్రులు కడుపుకోతకు గురువ్వనంరన్న కారణంగా ఈ నిర్ణయాన్ని తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.

## పేకాట శిబిరంపై కోరింగ పోలీసులు మెరుపు దాడి



**తాళ్లరేవు, విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లా ఎస్పీజి బిందు మాధవ్ ఐపీఎస్ కు అందిన సమాచారం మేరకుఎస్పీ ఆదేశాలతో కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ సర్కిల్ పరిధిలోని కోరింగ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి సత్యనారాయణ సిబ్బందితో పేకాట శిబిరంపై ఆకస్మిక దాడి చేశారు. దాడిలో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 27600 నగదు, ఏడు సెల్ ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిందితులు సుంకరపాలెం ఇంజరం తాళ్ళరేవుయానాం పరిసర ప్రాంతాలకు చెందినవారు. తాళ్ళరేవు మండలం సుంకరపాలెం గ్రామంలో ఆర్ఆర్ ఇన్ హెూటల్ పై కోరంగి ఎస్ఐ పి సత్యనారాయణ దాడి చేయగాహెూటల్ ను లీజుకు తీసుకుని సదరు హెూటల్ లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఎస్సై గుర్తించారు. హెూటల్ లోని రూమ్ నెంబర్ 4 లో చింతలపూడి హర్ష నాగ వర్ధన్ అనే వ్యకి ఆధ్వర్యంలో నంది కోళ్ల శ్రీనివాసరావు, మందపల్లి ప్రసాద్, చింతాకులు దుర్గాప్రసాద్, మామిడిశెట్టి ఏసుబాబు, పువ్వల ప్రదీప్ కుమార్, పలివెల రాములు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వీరంతా డబ్బులు పణంగా పెట్టి జూదం ఆడుతున్నందున ఎస్ఐ వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 27,600 నగదు, ఏడు సెల్ ఫోన్లు, 104 పేక ముక్కలను స్వాధీనపరచుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఘోరంగా ఎస్సై పి. సత్యనారాయణ మాట్లాడుతూ ఎక్కడైనా,ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, వ్యభిచారం తదితర నేరాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోనని హెచ్చరించారు.

## ప్రాణ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్



**జగ్గంపేట: విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట పట్టణంలోని రాజమండ్రి రోడ్డులో, ఆదిత్య హాస్పిటల్ ఎదురుగా రెడ్డి అవినాష్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రాణ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ భవనోత్సవం చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు విభాగాలను కందుల చిట్టిబాబు, ఎస్.వి.ఎస్. అప్పలరాజు, మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ, "జాతీయ రహదారి పక్కనే ప్రాణ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను జగ్గంపేటలో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేశాం. ఈ ప్రాంతంలో మొదటిసారిగా 24 గంటలు అందుబాటు ధరల్లో అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే, సీటీ స్కానర్, అన్ని రకాల రక్తపరీక్షలు తదితర సేవలు అందుబాటులో ఉంటాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పీ. శ్రీహరి రాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, సొసైటీ చైర్మన్ కందుల కొండయ్య చౌదరి (బాబ్జి), ముంద్రు ఎర్రబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, నీలం శ్రీను, కురుకూరి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబును ఘనంగా సత్కరించిన ది సంజీవి ఫిషర్ మాన్ సొసైటీ కోఆపరేటివ్ సంఘం



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక జేవియర్ అపార్ట్మెంట్ లో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన జీను మణి బాబును మర్యాదపూర్వకంగా కలిసి ది సంజీవి ఫిషర్ మాన్ సొసైటీ సంఘం ఘనం గా సత్కరించారు .మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్ లతో కలిసి జీను మణిబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా జ్యోతుల నెహ్రూ తో కలిసి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న మణి బాబుని గుర్తించి పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు మా అందరికీ చాలా సంతోషంగా ఉందని వారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఫిషర్మెంట్ సొసైటీ సమస్యలు కూడా మణి బాబుతో చర్చించి ఎమ్మెల్యే సహకారం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందరాడ చందర్రావు, కడితి లాజర్, మేడపాటి శేఖర్ బాబు, బూరా చక్రం, పడాల పెద్ద అప్పారావు, ఉంగరాల జీవరత్నం,మురా అబ్బులు, సలాది రాజు, మరల రాజబాబు, మరల ప్రకాష్, కడితి ప్రసాద్, భకి సరోజినీ, లండ రావులమ్మ, గుల్ల రాజబాబు, పడాల వెంకయ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేయండి

**కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల**



**విశ్వం వాయిస్ న్యూస్ కాజులూరు** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివీఎన్ మాధవ్ పిలుపు మేరకు బీజేపీ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో రాంచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన కుయ్యేరు గ్రామంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు జిల్లాఅధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగరవేసి ఒక పండగ వాతావరణం లో కుటుంబ సమేతంగా వేడుకలు చేయాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జోనల్ ఇన్చార్జ్ నల్లా పవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా ఇన్చార్జి పినిపే సతీష్ చంద్ర స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ దేవు పట్టాభి, సత్తి వీరబాబు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

# ఎడిటర్ వాయిస్

## మోడీ రాజీపడ్డారా..

మోడీ దౌత్య నీతిపై ప్రతిపక్షాల అవహేళనలు చేస్తున్నారు. ట్రంప్ ను వాటేసుకున్నాడు.. కౌగిలించుకున్నాడు. ఇండియాకు తీసుకొచ్చి సన్మానం చేశాడు. బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పుకున్నాడు. మరి ఇవన్నీ ట్రంప్ విషయంలో చేస్తే.. మోడీకి ట్రంప్ నుంచి మంచి శాస్తి జరిగిందని ప్రతిపక్ష నేతల చేస్తున్నారు. వాళ్లు చెప్పిన వరకూ నిజం. ఇది నిజమే..కానీ ట్రంప్ తోనే కాదు.. అమెరికాలోని అన్ని పార్టీల నేతలతోనూ మోడీ ఇలానే ప్రవర్తిస్తారు. బ్రిటన్ ప్రధానితోనూ, కెనడా ప్రధాని, ఆస్ట్రేలియా ప్రధానితోనూ అంతే స్నేహంగా మోడీ మెలుగుతారు.ఒబామాతో, బైడెన్ తోనూ మోడీ స్నేహం ఒకేలా ఉంటుంది. మోడీ దౌత్యనీతిలో ప్రధాన అంశం 'వ్యక్తిగత సంబంధాలు'.. ఇది కొన్ని సార్లు ఉపయోగపడుతాయి.. మరికొన్ని సార్లు ఉపయోగపడవు. ఖతార్ లో భారతీయులకు ఉరిశిక్ష పడితే ఆ దేశాన్ని ఒప్పించి విముక్తి చేసిన ఘనత మోడీ. ఉక్రెయిన్ తో రష్యా యుద్ధంలో ఒకరోజు యుద్ధం ఆపించి భారతీయులను ఆ దేశం నుంచి తీసుకొచ్చిన ఘనత మోడీది. మోడీ వ్యక్తిగత సంబంధాలు ఉపయోగపడ్డాయి. పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి ఆయన ఇంటికి పిలవకుండానే వెళ్లాడు. పాక్ దాడి చేస్తే యుద్ధం చేస్తున్నారు. కఠినంగా వ్యవహరిస్తున్నారు. జీ జిన్ పింగ్ భారత్ వచ్చారు. చైనాకు మోడీ వెళ్లారు. కానీ చైనా సైనికులు మనపై దాడి చేస్తే మోడీ రాజీపడలేదు. ట్రంప్ మోడీకి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. రైతులకే భారత్ తొలి ప్రాధాన్యం ఇస్తుంది. మత్స్యకారులు, పశువు పోషకులు విషయంలో కూడా మేము రాజీపడం. దీనికి నేను వ్యక్తిగతంగా మూల్యం చెల్లించాల్సి రావచ్చు. దానికి సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యలు చేశారు.భారత్ పై కొద్ది రోజులుగా డోనాల్డ్ ట్రంప్ విషం కక్కుతూనే ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా 50% సుంకం విధించేశాడు. ప్రధానంగా రష్యాతో చమురు కొనుగోలుతో పాటు యూఎస్ నుంచి డైరీ ప్రోడక్టు దిగుమతికి నో చెప్పడమే కూడా కారణమని తెలుస్తోంది. 8 కోట్ల మందికి పైగా రైతులు భారత్‌తో పాల ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నారు. ఈ నేపథ్యంలో యుఎస్ నుంచి కూడా ఉత్పత్తులను మనం దిగుమతులు చేసుకుంటే భారత రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒకవేళ యుఎస్ ప్రొడక్ట్స్ వస్తే ఏటా సుమారు లక్షల కోట్ల రూపాయలు దేశ ఆదాయాన్ని కూడా కోల్పోతామని అంచనా వేశారు. ఈ నేపథ్యంలోనే భారత్ నో చెప్పగా ట్రేడ్ డీల్ ఆగిపోయినట్లు కూడా సమాచారం.మెరికా నుంచి ఈ పాల ఉత్పత్తులను దిగుమతులు చేసుకోవడం కూడా మతపరంగా ఒక సున్నితమైన అంశం. మన దేశంలో ఆవుకు గడ్డి ఆహారంగా పెడతారు. కానీ అమెరికా ఆవులకు మాంసం ,మాంస ఉత్పత్తులను ఆహారంగా వేస్తారు. ఇలా చేయడం వల్ల మతపరంగా సున్నితమైన అంశం. ఎన్నో డిమాండ్ల నేపథ్యంలో భారతీ దీన్ని వ్యతిరేకించింది. ఇది స్థానిక రైతులకు కూడా జీవనోపాధి ప్రమాదంలో పడేస్తుంది. ఇప్పటికే రైతులు ఆదాయాలు తక్కువ. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సమ్మాన్ నిధి యోజన ద్వారా ప్రతి ఏటా ఆరువేల రూపాయలు కూడా రైతుల కోసం డైరెక్ట్ బెనిఫిట్రస్ జమ చేస్తున్నారు. అంతేకాదు ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన ద్వారా కూడా నీటిపారుదల సమస్యను పరిష్కరించింది. చిన్న రైతుల వ్యవస్థీకృత శక్తి పెరిగింది. ప్రాసెసింగ్ యూనిట్ లో నిల్వాల కూడా వేగవంతం చేసింది.ఎంఎస్ స్వామినాథన్ వార్షికోత్సవాలు ఢిల్లీలో జరుగుతున్నాయి. భారతరత్న, ఫాదర్ ఆఫ్ గ్రీన్ రివల్యూషన్ ఎంఎస్ స్వామినాథన్ మూడు పదుల వయసులోనే దేశ భవితవ్యాన్నే మార్చారు. కరువు భారీ నుంచి రక్షించారు. యూఎస్, మెక్సికో, జపాన్ శాస్త్రవేత్తలతో కలిసి వరి, గోధుమ వంగడాలపై పరిశోధనలు చేసి ఎంతో గాను ఉపయోగపడ్డారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఎట్టకేలకు అమెరికా-రష్యా భేటీ



ఎటుచూసినా యుద్ధాలూ, ఊచకోతలూ, దురాక్రమణలూ కనబడుతున్న వర్తమానంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య శిఖరాగ్ర చర్చలు జరగబోతున్నాయన్న కబురు కాస్తంత ఉపశమనం కలిగిస్తుంది. అయితే అలవికాని డిమాండ్లు పెట్టడంలో, మొండి పట్టుదలకు పోవటంలో ఇద్దరికిద్దరే గనుక ఈ చర్చల వల్ల ఒరిగేదేమైనా ఉంటుందా అన్నది సందేహమే. చర్చల ఫలితం మాట అటుంచి, వాటి కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని ట్రంప్ 'త్యాగం' చేశారా అనే అనుమానాలు అందరిలో తలెత్తాయి. చర్చల తేదీలు ఖరారు కాకపోయినా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో వచ్చేవారం అధినేతలిద్దరూ సమావేశమవుతారని రెండు దేశాల అధికార వర్గాలూ ప్రకటించాయి. ఉక్రె యిన్‌తో కాల్పుల విరమణ పాటించాలంటూ రష్యాకు ట్రంప్ పెట్టిన గడువు శు క్రవారంతో ముగిసింది. చర్చలపై స్పష్టత వచ్చింది గనుక ఈ గడువు విషయంలో ట్రంప్ ఏం చేస్తారన్నది చూడాలి. మూడున్నరేళ్లుగా సాగిస్తున్న యుద్ధాన్ని విరమించమని అధికారంలోకొచ్చింది మొదలు తన సొంత సామాజిక మాధ్యమం ద్వారా రష్యాను బెదిరించటం తప్ప, ట్రంప్ నిర్దిష్టమైన ప్రతిపాదనలు పెట్టింది లేదు. ఆయన దూత స్టీవ్ విట్‌కాఫ్ రష్యా ఉన్నతాధికార బృందంతో నాలుగు దఫాలు చర్చించిన మాట వాస్తవమే అయినా ఒరిగిందేమీ లేదు. ట్వీట్ల ద్వారా ప్రపంచ సమస్యలు పరిష్కారం కావని ఆర్నెల్ల తర్వాత ట్రంప్‌కు అర్థమైనట్టుంది. అమెరికా విజ్ఞప్తి మేరకు చర్చలు జరుగుతున్నాయని రష్యా ప్రతినిధి చెప్పటం గమనించదగింది. మొన్న ఫిబ్రవరిలో వైట్‌హౌస్‌లో మీడియా సాక్షిగా ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని ఇష్టానుసారం మాట్లాడారు. అటు తర్వాత జెలెన్‌స్కీ ఉక్రెయిన్‌లోని విలువైన ఖనిజాలను అమెరికాకు దఖలుపరచటానికి అంగీకరించారు. ఆ తర్వాత నుంచి పుతిన్‌పై అమెరికా ఒత్తిళ్లు తీసుకురావటం మొదలెట్టింది. ట్రంప్‌లో అసహనం పెరుగుతున్నదని తెలిసినా రష్యా వెనక్కి తగ్గలేదు. పుతిన్ లక్ష్యాలు వేరు. ఉక్రెయిన్‌ను నాటో కూటమికి దూరంగా ఉంచటం, భవిష్యత్తులో నాటో విస్తరణ ఉండబోదన్న హామీ తీసుకోవటం వాటిల్లో ప్రధానమైనవి. రష్యా ఆగ్నేయభాగంలో పాక్షికంగా ఉక్రెయిన్ ఆక్రమించుకున్న ప్రాంతాల నుంచి వైదొలగాలని, దాంతోపాటు ఉక్రెయిన్ నుంచి తమ దళాలు చేజిక్కించుకున్న డొనెట్‌స్క్‌తో పాటు మరో నాలుగు ప్రాంతాలూ, 2014లో తాము ఆక్రమించిన దక్షిణ క్రిమియా ద్వీపకల్పం రష్యాకే చెందుతాయని గుర్తించాలని పుతిన్ కోరుకుంటున్నారు. మొత్తంగా ఉక్రెయిన్‌కి చెందిన 1,719 చదరపు కిలోమీటర్ల భూభాగం రష్యా ఆక్రమణలో ఉంది. పుతిన్‌తో సమావేశానికి ట్రంప్ ఎంత తహతహలాడుతున్నారో తాజా పరిణామాలు తెలియజెబుతున్నాయి. అమెరికా, రష్యాల మధ్య ద్వైపాక్షిక చర్చలు కాకుండా, జెలెన్‌స్కీని కూడా కలుపుకొని త్రైపాక్షిక చర్చలైతేనే సమస్య పరిష్కారం తేలికవుతుందని అమెరికా ప్రతిపాదిస్తూ వచ్చింది. అయితే ఇందుకు రష్యా సుముఖంగా లేదు. ముందు అమెరికా, రష్యాల మధ్య చర్చలు జరిగి, అవి సత్ఫలితాన్నిచ్చాకే త్రైపాక్షిక సమావేశం సంగతి చూడొచ్చని అది చెబుతోంది. కానీ ఇందుకు జెలెన్‌స్కీ మొదటి నుంచీ వ్యతిరేకం. రష్యా దాడుల పర్యవసానంగా నష్టపోయేది తామైతే... చర్చల్లో తమ ప్రమేయం లేకపోవడమేమిటన్నది ఆయన ప్రశ్న. కానీ నెలలు గడిచాక ఆయన వైఖరి మారింది. శిఖరాగ్ర సమావేశాన్ని స్వాగతిస్తూ తాజాగా జెలెన్‌స్కీ ట్వీట్ చేశారు. ఆయనకు అంతకన్నా గత్యంతరం లేదు.అమెరికా, రష్యాల మధ్య చివరిగా జో బైడెన్ హయాంలో 2021లో శిఖరాగ్రం జరిగింది. ఆ తర్వాత కొన్నాళ్లకే పుతిన్ దండయాత్ర మొదలైంది. ఆర్నెల్లుగా చర్చలకు ప్రయత్నాలు చేస్తున్నా ఫలించని నేపథ్యంలో ఇప్పుడెలా సాధ్యమైందన్న ప్రశ్నకు రెండు పక్షాల నుంచీ జవాబు లేదు. ఈ శిఖరాగ్ర సమావేశం తర్వాత ఉక్రెయిన్‌ను కూడా కలుపుకొని త్రైపాక్షిక చర్చలు సాగిస్తామనిఅంటున్నా అందువల్ల పెద్దగా ఫలితం ఉండకపోవచ్చు. ఘర్షణలకు మూలకారణం నాటో కూటమి, దాన్ని ప్రోత్సహించిన అమెరికా. ఉక్రెయిన్‌లో 2014లో ప్రజామద్దతుతో ఎన్నికైన అధ్యక్షుడు విక్టర్ యెనుకోవిచ్ రష్యాతో సన్నిహితంగా ఉండటాన్ని సహించలేని అమెరికా, నాటోలు... అక్కడ అల్లర్లు రెచ్చగొట్టి ప్రజావిప్లవం సాకుతో ఆయన దేశం విడిచిపోయేలా చేశాయి. అటు తర్వాత జెలెన్‌స్కీ దేశాధ్యక్షుడయ్యారు. నాటో ప్రాపకంతో రష్యాతో గిల్లికజ్జాలకు దిగింది జెలెన్‌స్కీయే. కనుక నాటో కూటమి, దాని ద్వారా కథ నడిపించిన అమెరికా తమ వైఖరులు మార్చుకోక తప్పదు. అధినేతగా దేశ ప్రయోజనాల కోసం పాటుబడాలి తప్ప అగ్రరాజ్యాల చేతుల్లో పావుగా మారకూడదని తాజా పరిణామాల తర్వాతైనా జెలెన్‌స్కీ గ్రహించాల్సి ఉంది.

# ఈ సంక్షోభాన్ని దాటేదెలా?



రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లు ఆపాలంటూ వరస బెదిరింపులతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్‌ను లొంగదీసుకోవాలని చూస్తున్న తరుణంలో మన విదేశాంగ శాఖ తొలిసారి నేరుగా బదులీయటం కీలక పరిణామం. దీనికి రెండురోజుల ముందు స్థానిక తయారీ ఉత్పత్తుల్ని, సరుకుల్ని కొనుగోలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ దేశ పౌరులకు పిలుపునిచ్చారు. అమెరికాలో గత కొన్ని దశాబ్దాలుగా అక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తూ వచ్చిన అస్తవ్యస్త విధానాల పర్యవసానంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభానికి ట్రంప్ అమలుచేసిన తప్పుడు నిర్ణయాలు తోడై ఆర్థికవ్యవస్థను ఊపిరాడకుండా చేస్తున్నాయి. వాటి నుంచి బయటపడటం కోసం ఆయన ప్రపంచ దేశాలపై ఆర్థిక దండయాత్ర మొదలుపెట్టారు. చైనాపై 145 శాతం సుంకాల మోత మోగించటంతో మొదలుపెట్టి తన సన్నిహిత దేశాలపై సైతం దాదాపు 50 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించి, అనంతరకాలంలో వెనక్కితగ్గారు. ఈ దశలో ఆయన మన జోలికి రాలేదు. మోదీతో 2016 నుంచీ ఉన్న సాన్నిహిత్యంతో ఆయన తాను చెప్పినట్టు వింటా రని ట్రంప్ భ్రమపడ్డారు. తీరా కథ అడ్డం తిరిగేసరికి ఆగ్రహోదగ్రుడవుతున్నారు. అందుకే కావొచ్చు... జపాన్, దక్షిణ కొరియా, వియత్నాం, బంగ్లాదేశ్, ఇండొనేసియాలపై 15%–%20 శాతంమధ్య సుంకాలు విధించిన పెద్ద మనిషి మన దగ్గరకొచ్చేసరికి ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలతోపాటు రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లు ఆపకపోతే మరిన్ని రెట్లు పెంచుతానని హెచ్చరించారు. స్వదేశంలో సంపన్నులకూ, పారిశ్రామికవేత్తలకూ లక్షల కోట్ల డాలర్ల పన్ను రాయితీలు ప్రకటించి, ప్రపంచ దేశాలపై అదనపు సుంకాలు విధించటం ద్వారా ఆ లోటును భర్తీ చేసుకోవాలన్నది ఆయన పథకం. దీన్ని చూసీచూడనట్టు వూరుకుంటే ఈ బాణీయే కొనసాగిస్తారు. అమెరికా పాటించే ద్వంద్వ ప్రమాణాలు ఎవరికీ తెలియనివి కాదు. కానీ ట్రంప్ మరింత నిస్సిగ్గుగా వాటిని ఆచరిస్తున్నారు. ఒకపక్క తమ అణు పరిశ్రమలకు కావాల్సిన యురేనియం హెక్సాఫ్లోరైడ్ అయినా, విద్యుత్ వాహనాల తయారీలో అవసరమైన ప్లాటినం రకానికి చెందిన రసాయన మూలకం పలాడియం, ఎరువులు, రసాయనాలు వంటివి రష్యా నుంచి ఇప్పటికీ దిగుమతి చేసుకుంటూ... మనం మాత్రం ముడి చమురు కొనకూడదని శాసిస్తున్నారు. అందుకే మోదీ స్వదేశీ ఉత్పత్తుల్నీ, సరుకులనూ కొనటం అత్యవసరమని ప్రజలకు పిలుపునిచ్చారు. వర్తమాన తరుణంలో స్వదేశీ నినాదం సరైనది. అయిదేళ్లక్రితమే మోదీ ఆత్మనిర్భర్ భారత్ గురించి మాట్లాడారు. కానీ ఎన్డీయే ప్రభుత్వం ఈ విషయంలో పెద్దగా చేసిందేం లేదు. అంతక్రితం ఉన్న యూపీఏ ప్రభుత్వం గురించి చెప్పనవసరం లేదు. గతంలో ప్రణాళికా సంఘం, ఇప్పుడు నీతి ఆయోగ్... అలాగే సాంకేతిక నిపుణుల మాట చెల్లుబాటవుతూ వచ్చింది. ఆరెస్సెస్ అనుబంధ సంస్థ స్వదేశీ జాగరణ్ మంచ్ ఈ విషయంలో ప్రభుత్వాన్ని గతంలో పలుమార్లు తీవ్రంగా తప్పుబట్టింది. కానీ మారిందేమీ లేదు. ట్రంప్ ఒక్కరే కాదు...బ్రిటన్, ఈయూలు సైతం తమ వినియోగవస్తువులపై, యంత్ర పరిక రాలపై సుంకాలు తగ్గించమంటున్నాయి. అందుకు తలొగ్గితే మన సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈ) దెబ్బతింటాయి. అమెరికా ఒత్తిళ్లకు లొంగితే మన సాగు రంగం, పాడి పరిశ్రమ రంగం ఇబ్బందుల్లో పడతాయి. ఆ రెండు రంగాలపైనా 70 కోట్లమంది ప్రజానీకం ఆధారపడతారు. ఇవిగాక జన్యుమార్పిడి చేసిన మొక్కజొన్న, సోయాబీన్స్ దిగుమతి చేసు కోవాలని అమెరికా కోరుకుంటోంది. ఇది ప్రమాదకరం. వాటి సంగతలావుంచి వర్తమాన అనిశ్చిత వాతావరణంలో మనమే కాదు...దేశాలన్నీ ఆత్మరక్షణ బాటపట్టాయి. తమ దేశానికొచ్చే విదేశీ సరుకుపై అధిక సుంకాలు విధించటం, విదేశాలకు ఎగుమతయ్యే తమ సరుకుకు తక్కువ సుంకాల కోసం ఒత్తిళ్లు తీసుకురావటం రివాజైంది. ఈ నేపథ్యంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండ క్టర్‌లు, రక్షణ, సౌరశక్తి రంగాలకు పెద్దయెత్తున ప్రోత్సాహకాలు ఇవ్వాల్సివుంది. పెంచిన సుంకాల పరిధిలో ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, ఇంధన ఉత్పత్తులు వగైరాలను ట్రంప్ మినహాయించారు. 'జాతీయ ప్రయోజనాల రీత్యా' ఈ నిర్ణయం తీసుకున్నారట. కానీ ఆ ఉత్పత్తుల ధరల్ని పెంచటం ద్వారా అదనపు రాబడికి వ్యూహరచన చేస్తే అమెరికా సృష్టించదల్చుకున్న సంక్షోభంనుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే వాటికి మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తేనే ఇదంతా సాధ్యం. ఇప్పటికే స్వావలంబన దిశగా అడుగులేసివుంటే వేరుగా వుండేది. ఇప్పటికిప్పుడు తీసుకునే చర్యల నుంచి వెంటనే ఫలితాన్ని ఆశించలేం. ఈలోగా అమెరికా కోరుతున్నదేమిటో, మన తిరస్కరణకు కారణమేమిటో పార్లమెంటు వేదికగా తేటతెల్లం చేయాలి. అది జరిగితేనే ప్రజలు మరింత దృఢంగా మద్దతిస్తారు.

## గింజా టాక్సీ మొదటి అడుగు

1912 ఆగస్టు 5 ౦ జపాన్ రవాణా చరిత్రలో ఓ మైలురాయి. అదే రోజు టోక్యో నగరంలోని గింజా అనే ప్రముఖ వాణిజ్య ప్రాంతంలో, మొట్ట మొదటి సారిగా టాక్సీ సేవలు ప్రారంభమయ్యాయి. ఇది కేవలం కొత్త వాహన సేవ ప్రారంభం మాత్రమే కాదు. జపాన్ ఆధునికత వైపు పయనాన్ని సూచించే సంఘటన. రవాణా రంగంలో కొత్త శకానికి ఇది నాంది పలికింది.ఈ సేవలను ప్రారంభించిన సంస్థ పేరు టోక్యో టాక్సీ ఆటోమొబైల్ కంపెనీ. ఆరంభంలో కేవలం ఆరు టాక్సీలతో ప్రారంభమయ్యాయి. ఫ్రాన్స్‌కు చెందిన డారాక్ (%ఖుతీతీఖుఎన%) కంపెనీ తయారీ వాహనాలు టాక్సీలుగా మార్చి, గింజా వీధుల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టారు. ఇవి జపాన్‌లో మొదటి మోటార్ ఆధారిత, కిరాయికి నడిచే వ్యక్తిగత ప్రయాణ వాహనాలు. అప్పటి టోక్యో నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక నగరంగా ఎదుగుతోంది. గింజా ప్రాంతం %–% వ్యాపారం, విదేశీ సంస్థలు, డిపార్ట్‌మెంట్ స్టోర్లు, సినిమా హాళ్లు ఉండే సాంస్కృతిక కేంద్రంగా పేరు పడింది. ఈ ప్రాంతంలో టాక్సీ సేవల ప్రారంభం వ్యాపార అవసరాలకే కాదు, సామాజికంగా కూడా నగర జీవనశైలిలో కీలక మార్పును తెచ్చింది. ఈ టాక్సీల్లో ప్రయాణ ధర మీటర్ ఆధారంగా నిర్ణయించడ మన్నది అప్పటికి అత్యంత ఆధునిక వ్యవస్థ. ఇది ఖర్చుతో కూడుకున్నప్పటికీ, పారదర్శకత, వేగం, స్వచ్ఛత, సమయ పాలన వంటి అంశాలతో ప్రజల్లో విశ్వాసం పొందింది. తొలి దశలో ఇది ధనవంతుల ప్రయోజనం గానే ఉన్నా, 1920ల నాటికి వాహనాల సంఖ్య పెరగడంతో సామాన్యులు కూడా ఈ సేవలకు దరి చేరారు. జపాన్ ప్రభుత్వ పాలనలోను, పట్టణాభివృద్ధి లోను ఈ సేవల ప్రభావం గణనీయంగా కనిపించింది. ప్రభుత్వ అధికారులు, వ్యాపార వేత్తలు, విదేశీ అతిథులు టాక్సీలను వాడటంతో వాటికి స్థిర స్థానం లభించింది. యూరోప్, అమెరికాలో పెరుగుతున్న టాక్సీ సంస్కృతిని తూర్పు ఆసియాలో ముందుగా స్వీకరించిన దేశం జపానే కావడం విశేషం.నేటి జపాన్‌లో టాక్సీ సేవలు ప్రపంచ స్థాయి ప్రమాణాలకు నిలబడినవి. ఆధునిక టాక్సీలు, క్యాబ్‌లు, సాంకేతికతతో సమన్వయంగా పనిచేస్తున్నాయి.

# నేరాలు అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా కార్డన్ - సెర్చ్ నిర్వహణ

**కాకినాడ జిల్లా,విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లాలో అనుమానాస్పద వ్యక్తుల ఇళ్ళలో సోదాలు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు కార్డెన్ %డ% సెర్చ్ ఆపరేషన్ ఆదివారం నిర్వహించారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాలమేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు బారోసా కల్పించేందుకు, ప్రతి ప్రాంతంలో పోలీసులు ప్రజల మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్ పెంపొందించడం, నేరాల నియంత్రణలో భాగంగా నేటి రోజున కాకినాడ జిల్లా వ్యాప్తంగా %ఖ%.కొత్తపల్లి ఉప్పడ బీచ్, వన్ టౌన్, గండేపల్లి, రౌతులపూడి, టూటౌన్, తిమ్మాపురం, త్రీ టౌన్ పోలీసు స్టేషన్ ల పరిధిలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు:

1. కాకినాడ సబ్ డివిజన్ లో పెదపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో గొల్లల మామిడాడ గ్రామం ఫీల్డ్స్ లో ఆయా అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా పేకాట ఆడుతున్న 6 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారివద్ద నుండి %ఝుంప్త =ం%.3330/-, 52 ప్లేయింగ్ కార్డ్స్ స్వాదీనపర్చుకుని క్రైమ్ నెంబర్ 126/2025 . 9(1) గా నమోదు చేయడం జరిగింది.

2. కాకినాడ సబ్ డివిజన్ లో కోరింగ పోలీస్ స్టేషన్ పరిధిలో సుంకరపాలెం గ్రామం లోని ఆర్ ఆర్ లాడ్జి లో ఆయా అధికారుల



ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా పేకాట ఆడుతున్న 6 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారివద్ద నుండి నగదు %=ం%.27,000/-, 104 ప్లేయింగ్ కార్డ్స్ స్వాదీనపర్చుకుని క్రైమ్ నెంబర్ 156/2025 %ఖ/ం. 3డ4-ూ+-ూవ్% గా నమోదు చేయడం జరిగింది.

3. కాకినాడ జిల్లాలోని కాకినాడ మరియు పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలలో ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించగా జారీ చేసిన ఈ-చలాన్లు: 93, మొత్తం విధించిన జరిమానా: ?35,605/-, మద్యం తాగి వాహనం నడిపిన కేసులు: 02

బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన కేసులు: 02.

ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లలో రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పోలీసులు. అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు హెచ్చరించారు. అనంతరం రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు 112 కాల్ చేసి పోలీస్ శాఖకు సమాచారం అందించాలని,ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసుల సహాయాన్నిపొందవచ్చని సూచించారు.

# మహేష్ బాబు సమాజ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- గుడుపూడి ఆనంద్ బాబు, ఫ్యాన్స్ ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాలు,భోజన వితరణ

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ సినీనటుడు ప్రిన్స్ మహేష్ బాబు పుట్టినరోజును పురస్కరించుకుని రాజమండ్రిలోని స్థానిక ఆర్యాపురం లో శనివారం పుట్టినరోజు వేడుకల ను ఘనంగా నిర్వహించారు.నగర మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సెక్రటరీ గుడుపూడి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహేష్ బాబు పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానుల ఆనందోత్సాహాల నడుమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి మాట్లాడుతూ ప్రిన్స్ మహేష్ బాబు ఉన్నత వ్యక్తిత్వం,క్రమశిక్షణ గల నటుడిగా సినీ ఇండస్ట్రీలో ఒక ఒరవడిని సృష్టించారని కొనియాడారు.వైవిధ్య భరితమైన చిత్రాలలో నటిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక క్రేజ్ సంపాదించారన్నారు. ఒకవైపు సినిమాలలో నటిస్తూ.. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలకు చేరువ కావడం విశేషం అని పేర్కొన్నారు. అలాగే



సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు సమాజానికి అందిస్తున్న సేవా అభినందనీయం...ఆయన చేసే కార్యక్రమాలు వారి అభిమాను లందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, నగర కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు రామినీడి మురళి మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణకు తగ్గ తనయుడిగా మహేష్ బాబు సినీ రంగంలో రాణించడమే కాకుండా సేవా రంగంలో కూడా ఆయన ఒక విలక్షణ శైలిని చాటారని ప్రశంసించారు. సుమారు 4వేల 500 మందికి హార్ట్ ఆపరేషన్లు చేయించి ప్రాణదాతగా మహేష్ బాబు వారి హృదయాలలో నిలిచారని అన్నారు. అటువంటి మంచి మనసున్న మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలను ప్రతి ఏటా తన సొంత ఖర్చులతో మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సెక్రటరీ గుడుపూడి ఆనంద్ బాబు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మహిళలకు పెద్ద ఎత్తున చీరలు పంపిణీ చేశారు. అనంతరం మహేష్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐ ఐ సి మాజీ చైర్మన్ శివరామ సుబ్రహ్మణ్యం,మాజీ రుడా చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సార్వంపూడి హరి గోపాల్, కాపు సంఘం కార్యదర్శి చింతా వీరబాబు, అభిమానులు చిన్నా,తేజ,బియ్యం కొట్టుప్రసాద్, నారాయణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కులాలకు న్యాయం చేసింది చంద్రబాబే

- శెట్టి బలిజలు రాజకీయంగా ఎదగాలి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు
- కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్ర పటానికి క్షీరాభిషేకం
- శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ప్రశంస

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** శెట్టి బలిజలు రాజకీయంగా ఎదగాలని, వారంతా తనకు బలమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.గీత కులాలకు మద్యం షాపుల్లో, బార్లలో 10శాతం రిజర్వేషన్లతో పాటు 50 శాతం ఫీజు రాయితీ కల్పించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక లాలా చెరువు సెంటర్లో దొమ్మేటి విగ్రహం వద్ద చంద్రబాబు చిత్ర పటానికి కృతజ్ఞతా పూర్వకంగా క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కుడుపూడి సత్తిబాబు కష్టపడి పనిచేయడం వల్ల రాష్ట్ర స్థాయిలో శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించిందని అన్నారు.ఆయన నేతృత్వంలో గీత కులాలు ఐక్యంగా ఎదగాలని సూచించారు.గత ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతంగా ఉన్న అవకాశాలను 24 శాతానికి కుదించగా కూటమి ప్రభుత్వం వచ్చి మళ్ళీ దానిని 34 శాతానికి పునరుద్ధరించిందని చెప్పారు.ఆర్యాపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ పాలకవర్గంలో గీత కులాల నుంచి ప్రాతినిధ్యం కల్పించామని, అలాగే దేవాదాయ కమిటీలలో శెట్టి బలిజలకు అధిక ప్రాధాన్యత



కల్పించామని చెప్పారు.అధ్యక్షత వహించిన ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ గీత కులాలకు న్యాయం చేసింది చంద్రబాబే అని చెప్పారు. గీత కులాలకు చంద్రబాబు ఆపద్బాంధవుడు అని నిరూపించారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో మేళవించి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళా సంక్షేమం కోసం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలు చంద్రబాబు పరిపాలన దక్షతకు నిదర్శనం అన్నారు.

ఒకరు ముందు ఎప్పుడూ
లేని విధంగా గీత కులాలకు
చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మేలు చేసిందని చెప్పారు.తెలుగుదేశం జెండా లేని మంగళగిరిలో కష్టాన్ని
లెక్క చేయకుండా నారా లోకేష్
పాదయాత్ర చేసి, అక్కడ భారీ మెజారిటీతో గెలిచి, కూటమి అధికారంలోకి రావడానికి ఎంతో దోహదం చేశారని గుర్తు చేశారు. నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యా వ్యవస్థలో మార్పులు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా
మద్యం షాపులు,బార్లలో 10 శాతం రిజర్వేషన్లు తో పాటు 50 శాతం ఫీజు రాయితీ కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతగా
శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి జై చంద్రబాబు అంటూ గీత కులాలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బుడ్డిగరివి,రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ యామిన నారాయణ గౌడ్, కదలి రామకృష్ణ, మరుకుర్తి రవి యాదవ్, చింతపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో కూడా బిసి రిజర్వేషన్ సాధించుకోవాలి

సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి
బిసిల ఐక్యతతో రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి
ఎదిగే నాయకులకు అండదండలు అందించాలి
పాపన్న గౌడ్ 375వ జయంతి సభలో మాజీ ఎంపీ భరత్ రామ్

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఐక్యతతో ఆనాడు సర్దార్ పాపన్న గౌడ్ గోల్కొండ ఖిల్లాలో రాజ్యాధికారం సాధించారో అదే రీతిలో ఇప్పుడు మనందరం రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలని రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ అన్నారు. భరతమాత ముద్దుబిడ్డ, తొలి తెలుగు బహుజన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 375వ జయంతి సందర్భంగా. జై గౌడ్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో జాతీయ వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి, మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ జోగి రమేష్ గౌడ్, ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,మాజీ మంత్రి వి.శ్రీనివాస్





గౌడ్, తదితరులతో కల్సి భరత్ ఘనంగా నివాళులర్పించారు.

ఈసందర్భంగా భరత్ మాట్లాడుతూ బలహీన వర్గాల మధ్య ఐక్యత సాధించాలన్నారు. ప్రస్తుతం బడుగు బలహీన వర్గాలను ఎలా అణగదొక్కుతున్నారో అర్థం చేసుకోవాలన్నారు. 300,400సంవత్సరాల క్రితం ఉన్న పరిస్థితుల్లో పాపన్న గౌడ్ అధికారం సాధించి ఏవిధంగా ప్రజలకు మంచి చేస్తూ ధర్మ పాలన చేసారో మనం తెలుసుకోవడమే కాకుండా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే ఐక్యత అవసరమన్నారు. మనకోసం నిలబడే నాయకుడి వెంట మనమంతా నిలబడితే ఖచ్చితంగా మనందరినీ పైకి తీసుకొచ్చే అవకాశం ఉటుందని ప్రమోంది, ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందడుగు వేయాల్సి ఉందని భరత్ అభిప్రాయపడ్డారు. గ్రూపిజానికి దూరంగా ఉండాలన్నారు. ఎదిగే నాయకుడికి అండగా ఉండాలని తద్వారా మనందరినీ పైకి తీసుకొచ్చే అవకాశం అందిపుచ్చుకోవాలని భరత్ అన్నారు. స్థానిక సంస్థలలోని కాదు రేపొద్దున్న శాసన సభ, లోక్ సభలో కూడా బిసి రిజర్వేషన్ సాధించే దిశగా అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఇరు రాష్ట్రాలనుంచి అలాగే అలాగే దేశ నలుమూలల నుంచి హాజరైన గౌడ సోదర సోదరీమణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## అసత్య ప్రచారాలు మానుకోండి ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం, విశ్వం వాయిస్:** ఇద్దరు తాగుబోతులు మధ్య జరిగిన గొడవలను రాజకీయాన్ని, కులాన్ని మధ్యలోకి లాగి లేనిపోని కుల విబేధాలు సృష్టించడం మంచిది కాదని అన్నారు. కార్యకర్తలు అన్ని గ్రామాల్లో నీ అన్ని కుల, మతాల్లో నీ కూడా నాకు ఉన్నారని అలా అని వాళ్ల వాళ్ళ వ్యక్తిగత కొడవలకు ఏ రాజకీయ నాయకులు కూడా సమర్థించరు. ఇప్పటికే యానంలో ఉన్న యువతని కొంతమంది యువ నాయకులు అని పేరు చెప్పుకుని కుల వివక్ష తో రెచ్చగొట్టి వారినీ తమ స్వలాభం కోసం వాడుకుంటున్నారే తప్ప వేరే ఏమి లేదు. జరిగిన సంఘటనలో అటు బాధితులు తరుపు కానీ, నిందుతుడు తరుపు కానీ ఎవరు నాకు ఫోన్ చేసింది లేదని శాసన సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ గారు తెలిపారు.యానాం లో అందరు సోదరభావాలతో కలిసిమెలిసి మెలగాలని నా ఆకాంక్ష అన్నారు. ఇకనైనా సోషల్ మీడియాలో ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకుంటే బాగుంటుందని, లేకపోతే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరిస్తూ నిన్న జరిగిన ఘటనను ఆయన ఖండించారు. దళిత నాయకుడు అని చెప్పుకునే వ్యక్తి తన సామాజిక వర్గం బాగు కోసం పోరాడేలా తప్ప ఇలా కులాన్ని రెచ్చగొట్టి యువత కుల వివాదాల్లోకి లాగడం సరికాదన్నారు.ఇప్పటికే నిందితుడిని రిమాండ్ చేయడం జరిగిందని నిజాలు తెలుసుకుని వాస్తవాలు మాట్లాడాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.

## జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీ





**తాళ్లరేవు,విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల పరిధిలోని సుబ్బారాయుడు దిమ్మ వద్ద ఆదివారం రాత్రి రెండుద్విచక్ర వాహనాలు ఢీకొ న్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కాట్రేని కోన మండలానికి చెందిన మరియు తాళ్ళరేవు మండలానికి చెందిన వ్యక్తులకు గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి స్థానిక కోరింగ ఎస్సై పి సత్యనారాయణ మరియు సిబ్బందితో కలిసి హుటాహుటిన చేరుకుని ప్రమాదంలో గాయపడ్డ వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రూరల్ మండలంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ





**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు, రాజమండ్రి డివిజన్ పరిధిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ తెలిపారు. ఆదివారం, రాజమండ్రి రూరల్ మండలంలో మండల స్థాయి హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 15న జరగబోయే 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆగస్టు 2 నుంచి 15 వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.ప్రతి ఇంటి పై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసిల్దార్ శ్రీనివాస్, ఇంచార్జి ఎంపిడివో సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాల విద్యార్థులు స్వచ్ఛభారత్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ఎస్వీజి మార్కెట్ ప్రక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో స్వచ్ఛభారత్ ను నిర్వహించారు. డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి వి ఎస్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో జరిగింది.ఎన్ఎస్ఎస్ నాయకుడు జి.విజయ్,సందీప్, మనోజ్, సూర్య, యశ్విన్లతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎ. శిరీష, పోలు కొండ సాయి, డాక్టర్ బి హెచ్. వి రమాదేవి నిర్వహించారు. ప్రిన్సిపల్స్ సిహెచ్ ఫ్రెండ్ ఫణికుమార్ ఎస్ కె ఎన్ రహమాన్ చంద్రశేఖర్ డి రామకృష్ణ లు తమ అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**అనకాపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** అనకాపల్లి పట్టణం స్థానిక శ్రీరాంనగర్లో గల అర్బన్ రెసిడెన్షియల్ గిరిజన వసతి గృహంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలకు అనేక సంక్షేమ పథకాలను చట్టాలను చేయడం జరిగిందని ఇవి వారి యొక్క ఆర్థిక సామాజిక అభివృద్ధికి తోడ్పడుతున్నాయని కావున గిరిజనులు వీటిపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని,అదేవిధంగా వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి స్థానికంగా ఉన్న గిరిజనులకే అక్కడ ఉద్యోగాలను భూములను ఇవ్వటం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని ఆమె తెలిపారు.సంస్థ అధ్యక్షులు కాళ్ళ శివశంకర్ మాట్లాడుతూ ఆదివాసి దినోత్సవం నిర్వహించుకోవడం ముఖ్య ఉద్దేశ్యం గిరిజన భాషలు, సాంప్రదాయాలు, నృత్యాలు కనుమరుగైపోతున్నాయని వాటిని సంరక్షించుకునే నిమిత్తం



యునెస్కో ప్రతి ఏటా ఆగస్టు 9వ తేదీన ఈ ఒక్క దినోత్సవాన్ని నిర్వహిస్తుందని మనమంతా గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు నృత్యాల అభివృద్ధికి కృషి చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు వాటిని అందించే ప్రయత్నం చేయాలని ఇప్పటికే అనేక గిరిజన తెగల భాషలు సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగైపోతున్నాయని కావున మనమంతా వాటిని సంరక్షించుకోవడానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. గిరిజనులు వారి యొక్క చట్టాల పైన అవగాహన పెంచుకొని వారు సామాజికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వాలు కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని వారి యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచు కోవటానికి కృషి చేయాలని, గిరిజనులు విద్య ద్వారానే అభివృద్ధి జరుగుతుందని విషయాన్ని గుర్తించి విద్య పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించి విద్యలో తమ యొక్క పిల్లలను ప్రోత్సహించి ఉన్నత స్థితిని అధిరోహించడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సంస్థ ప్రతినిధులు విద్యార్థులు మరియు వసతి గృహ సిబ్బంది కలిసి గిరిజన సాంప్రదాయ నృత్యమైన దింసా నృత్యాన్ని ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బి బివి ప్రసాద్,లీగల్ అడ్వైజర్ గేదెల రామచంద్రరావు,వసతి గృహ సిబ్బంది దేవమణి, ప్రియాంక లక్ష్మి వసతి గృహ విద్యార్థులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆంధ్ర యువత మేధస్సు ను సర్వనాశనం చేస్తున్న కొంతమంది తెలుగు హీరోలు

తమిళనాడు హీరోలు రాష్ట్ర అభిమానంలో ఆధార్శాన్ని చాటుకుంటున్నారు..

దోచుకేది కొండంత..సేవ ఇసుమంత..చారిత్రిక యాచక మాయగాళ్లు మన తెలుగు హీరోలు..

కార్పొరేట్ మీడియాకు పేలాలపై వున్న శ్రద్ధ సామజిక భాద్యతపై లేదు..

మేడా శ్రీనివాస్ , విశ్లేషణ,



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** నాటి సినిమాలు సమాజానికి ఆదర్శంగా నిలిచాయి . నేటి సినిమాలు "రెడ్లీట్కట్ " ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సూటిగా విమర్శించారు. ఎక్కువ శాతం ఆంధ్ర రాష్ట్ర తెలుగు అగ్ర హీరోలు అభిమానులను , రాష్ట్రా భవిష్యత్ ను దోచుకుంటున్నారు . తమిళనాడులో అధిక శాతం హీరోలు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఆ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా పాలు పంచుకుంటున్నారు . వర్గాలు ఎన్నైనా ఉండొచ్చును రాష్ట్ర ప్రగతికి సంబందించి అందరు ఒకే మాట, ఒకే బాట అంటు మోదీ సర్కార్ ను " సుస్సు " పోయిస్తున్నారు . అదే విధంగా ఆంధ్రప్రదేశ్ తెలుగు హీరోలు రాష్ట్ర భవిష్యత్ కు , ప్రగతికి సంబంధించి అభిమానుల ఆప్యాయతను ఢిల్లీ పెద్దల కాళ్ల వద్ద తాకట్టు పెడుతున్నారని , తద్వారా అవినీతిని సొంత మార్గాలకు దారి చేసుకుంటున్నారు . ఆంధ్రప్రదేశ్ మట్టి వాసన తెలవనోళ్లు , ఆంధ్రుల త్యాగాలు , పోరాట పటిమ తెలియనోళ్లు నేడు ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలను శాసిస్తున్నారు . ఆంధ్రప్రదేశ్ తెలుగు హీరోలు ఆంధ్రుల భవిష్యత్ ను దోచుకుంటుంటే తమిళనాడు హీరోలు ఆ రాష్ట్ర భవిష్యత్ కోసం ఒక్కటిగా మోదీ సర్కార్ నిలదీస్తు ఆ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు .. ఆంధ్రప్రదేశ్ లో కొంతమంది హీరోల కిరాయి ప్రచారాల కోసం అభిమానుల ముసుగులో నియమించుకున్న ఒక రకం కిరాయి బృందంతో శృతి మించిన ప్రచారం పొందుతున్నారు . దోచుకున్న దానికోసం చెప్పకుండా అర కొర చేసిన అతి చిన్న చిన్న సేవలను ఖరీదైన ప్రచార మార్గాల ద్వారా ప్రజల వాస్తవ దృషిని మళ్లీస్తుంటారు.ఆంధ్రప్రదేశ్ లో కొంతమంది తెలుగు హీరోలు దోచుకున్నది కొండంత అయితే సేవ ఇసుమంత కూడా ఉండదు . నేడు ఈ తరహా తెలుగు ప్రచార హీరోలు కొంతమేరకు హీరోలుగా చాలామణి కావొచ్చును , వాస్తావాల్లో ఎప్పుడు ఆ హీరోలు జీరోలు గానే నిలుస్తారు.ఆంధ్రప్రదేశ్ లో కొంతమంది తెలుగు హీరోలకు రాష్ట్రం ఏమైనా పరవాలేదు. నరేంద్ర మోదీ ప్రక్కన ఫొటో దిగితే చాలు . దోపిడి సొమ్మును కాపాడుకుంటే చాలు. ఆంధ్రప్రదేశ్ లో ఈ కొంతమంది హీరోలకు ఆంధ్రుల దయ, రాజకీయ బిక్ష కావాలి. వీరు జీవించేది మాత్రం తెలంగాణా రాష్ట్రం లోనే , అ రాష్ట్రంలో రాజకీయాలు మాట్లాడినా , రాష్ట్ర భవిష్యత్ ను తాకట్టు పెట్టే విధంగా మోదీ సర్కార్ కు భజన చేసినా తెలంగాణా ప్రజలు మాడు పగలగొడతారనే భయం వీరిని అక్కడ వెంటాడుతుంది . ఆంధ్రులు అమాయకులు, ఎన్ని సార్లు మోసం చేసినా మోసపోతారానే బావనతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కు ఆ కొంతమంది తెలుగు హీరోలు శాపంగా మారారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు . ఆంధ్రప్రదేశ్ తెలుగు హీరోలు కారణంగా యుక్త వయస్సులో వున్న యువతీ, యువకులు భవిష్యత్ ను సర్వనాశనం చేసుకుంటున్నారు . ఈ హీరోలు జీరోలు అని తెలిసి కూడా ఒక తరహా మత్తులో ఆంధ్రప్రదేశ్ యువత మేధస్సు ను నిర్వీర్యం చేసుకుంటున్నారు . ప్రపంచానికే మేధస్సులో ఎంతో ఆదర్శంగా నిలిచే యువత ఆంధ్రులే నని, అలాంటి యుక్త వయస్సు మొత్తం ఈ హీరోలు ముసుగులో వున్న జీరోల కోసమే పాడు చేసుకుంటు తల్లిదండ్రులకు ఆత్మ ఘోష మిగులుస్తున్నారు . ఒకనాటి తెలుగు సినిమాలు సమాజానికి ఆదర్శంగా నిలిచేవని నేటి సినిమాలు రెడ్లీట్కట్ ప్రాంతాలకు ఆదర్శం గా నిలుస్తు యుక్త వయస్సు యువతీ యువకులను , వారి భవిష్యత్ కోసం వారు కనే కలలను బుగ్గిపాలు చేస్తున్నారని ఆయన ఏద్దేవా చేసారు. ఈ సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు.. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి ఆర్ మూర్తి , సిమ్మా దుర్గారావు ,ఎమ్ డి హుస్సేన్,దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , వల్లి శ్రీనివాసరావు, బసా సోనియా , జవ్వాది మోహన్ , సుంకర వెంకట భాస్కర రంగారావు ,కాకర ప్రసాద్ , పసుపులేటి వీర్రాజు, మాసా అప్పాయమ్మ , పసుపులేటి సుశీల , అడపా దేవుడు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు లేవు

తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు అంటున్న కూటమి నాయకులు

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామ జనసేన పార్టీ కార్యాలయం నందు కూటమి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మట్ట వెంకటేశ్వరరావు,వలవల రాజా,కాంద్రు శేఖర్, గెద్దాడ త్రిమూర్తులు,తోలేటి బాబు,రుద్రం నాగేశ్వరరావు,పెంటపాటి శివ మాట్లాడుతూ రఘుదేవపురం నుండి సీతానగరం వరకు గల రహదారి రోడ్డు మార్గాన్ని కుధించిన ఘనత వైసీపీ నాయకులదేనని అన్నారు. అప్పట్లో వైసీపీ నాయకులు ప్రలోభాలకు లొంగిపోయి ఈ రోడ్డు ఆక్రమణలను తొలగించలేదని ఆరోపించారు. గత వైకాపా మాజీ ఎమ్మెల్యే శంకుస్థాపనల పేరుతో ప్రజలను మభ్య పెట్టారని అన్నారు. రఘుదేవపురం నుండి సీతానగరం వరకు గల రహదారిలో పలు ప్రమాదాలు చోటు చేసుకోవడంపై కూటమి నాయకులు స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు తెలియజేయడంతో ఆయన స్పందించి 14 కోట్ల రూపాయలతో



రహదారి రోడ్డులో ఇబ్బందులు పడిన వారికి నష్టపరిహారం అందించే దిశగా అభివృద్ధి పనులు ప్రారంభించారని అన్నారు. రోడ్డు ఆక్రమణలు తొలగించుటలో సొంత స్థలాలను నష్టపోయిన వారికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,తెదేపా ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి తగిన నష్టపరిహారాన్ని ఇచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వైసిపి నాయకులు కావాలనే కూటమి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాన్ని చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసిపి నాయకులు ఓర్వలేకపోతున్నారని తెలిపారు. బొబ్బిల్లంక నుండి సీతానగరం వరకు గల రహదారిని ఏర్పాటు చేయుటలో అన్ని గ్రామాల్లో ఒకే విధంగా రోడ్డు ఆక్రమణలను తొలగించడం జరుగుతుందని అందుకు సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే,తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆదేశాలను జారీ చేయడం జరిగిందని తెలిపారు. 2021 సంవత్సరంలో కావాలనే వైకాపా నాయకులు బిల్లులు ఆపారని కూటమి నాయకులు అన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే చొరవతో పూర్తిస్థాయిలో రహదారి నిర్మాణ పనులు దిగ్విజయంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దాసరి రమేష్,మట్ట కాపు,కవల సురేష్,కొండాటి వీర వెంకట సత్యనారాయణ,కవల గంగా రావు,ప్రగడ శ్రీహరి,తన్నీరు సురేష్,గడ్డి సత్యనారాయణ మూర్తి,గట్టి మణి,ఏపుగంటి నాగేశ్వరరావు,ముత్యం చంటి,ఏరుబంటి కేశవ,మట్ట నాగేశ్వరరావు,వీర మహిళలు ఇందుకూరి పద్మావతి,ఒనుమ లక్ష్మి, గోకాడ సూర్యావతి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా మండలంలో నేటికీ ఏ అభివృద్ధీ కనబడలేదు

ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించడమే వైకాపా శ్రేణుల లక్ష్య సాధన



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** 16 నెలలుగా అసలు అభివృద్ధే జరగ లేదని ప్రజలు అంటూ ఉంటే అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నారని మీడియా సమావేశంలో వైకాపా శ్రేణులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా వైకాపా మండల కన్వీనర్ గంటా శ్రీను మాట్లాడుతూ మండల ప్రజల చిరకాల కోరికలైన కాతేరు నుండి సీతానగరం వరకు ప్రధాన రహదారిని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా 16 కిలోమీటర్లకు గానూ 14 కిలోమీటర్ల వరకు రోడ్డు పనులను పూర్తి చేశారని అన్నారు. నియోజవర్గ అభివృద్ధిని మెరుగుపరుస్తామంటూ ముందుకు వచ్చిన ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కనీసం రెండు కిలోమీటర్ల రఘుదేవపురం రహదారి రోడ్డును అలాగే పురుషోత్తపట్నం రోడ్డును వేయలేని పరిస్థితి ప్రజలకు ఏర్పడటంతో నేటికీ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నిర్మించిన 14 కిలోమీటర్ల రోడ్డును 33 టన్నుల పైబడి ఇసుక లారీలతో తోలకాలకు ఉపయోగిస్తూన్నారని అన్నారు. ఎలక్షన్ రావడంతోనే బొబ్బిల్లంక పీహెచ్ఈ సెంటర్ ను, పంట పొలాలు మునిగిపోకుండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు,ములకల్లంక బ్రిడ్జి పనులు ఆపారే తప్ప వైకాపా ప్రభుత్వం ఏనాడు ప్రజలు ఇబ్బంది పడే పనులు చేయలేదని అన్నారు. మండలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అభివృద్ధి పనులు చేయడం చేతకాకపోతే మళ్లీ జక్కంపూడి రాజా గెలిచిన తర్వాత మొట్టమొదటిగా మీరు వదిలేసిన పనులన్నీ అతి తక్కువ కాలంలోనే పూర్తి చేస్తామని అన్నారు. మండల కో కన్వీనర్ కరుటూరి హరిబాబు మాట్లాడుతూ మండల కేంద్రంలోనే అధికంగా రహదారి రోడ్డు ఆక్రమణలు జరిగాయని అన్నారు. వైకాపా నాయకులు అభివృద్ధికి అడ్డుపడుతున్నారంటూ అసత్య ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. కూటమి నాయకులు నేడు చిత్తశుద్ధితో రఘుదేవపురం రెండు కిలోమీటర్ల రోడ్డును పూర్తి చేసి చూపించాలని అన్నారు. లేనిచో ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మండల ప్రజలకు న్యాయం జరిగేందుకు ఎన్ని అవమానాలైనా,ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కోవడానికి మేము సిద్ధమని అన్నారు. పెందుర్తి దేవదాసు మాట్లాడుతూ శనివారం జరిగిన మీడియా సమావేశంలో కూటమి నాయకులు కావాలనే అసత్య ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 16 నెలలు అయినా మండలంలో అభివృద్ధే లేదు దేవుడా అంటూ ప్రజలు అంటూ ఉంటే వైకాపా శ్రేణులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అభివృద్ధి అంటే గ్రామాల్లో ప్రతి పనినీ మెరుగుపరచడం అని అన్నారు. 16 నెలలుగా గ్రామాల్లో పారిశుధ్యం,అభివృద్ధి పనులు ఎక్కడా కనిపించడం లేదని అన్నారు. గత సంవత్సరంలో ఎన్ ఆర్ జి యస్ నిధులు విడుదల అయ్యాయని తెలిపిన కూటమి నాయకులు ఆ పది లక్షల రూపాయలతో ఏ అభివృద్ధిని గ్రామాల్లో చేశారని ప్రశ్నించారు. మండల ప్రజలకు అత్యవసరమైన మాజీ ఎమ్మెల్యే ప్రారంభించిన 30 పడకల హాస్పటల్ ను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ములకల్లంక బ్రిడ్జి మరియు కాజ్ వే బ్రిడ్జిలను వెనుకకు నెట్టేయడం వెనుక ఆంతర్యం ఏమిటో మండల ప్రజలకు ఎమ్మెల్యే,తెదేపా ఇంచార్జ్ తెలపాలని అన్నారు. నేటికీ చిన్నపాటి వర్షాల వలన పంట పొలాలు మునిగిపోతున్నా నేటి పాలకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి రోడ్డు విషయంలో న్యాయం చేయమని అడిగితే తప్పుడు కేసులు పెట్టి వైకాపా నాయకులను బాధించడం సరికాదని అన్నారు. అభివృద్ధిని మేము స్వాగతిస్తామని అలా అని అభివృద్ధి చేయకుండా అభివృద్ధి చేస్తున్నామంటూ మాట్లాడితే మండల ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. అంబటి రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని మేము అడ్డుకోవాల్సిన పనిలేదని సీతానగరం నుండి రఘుదేవపురం దాటాలంటే మండల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. ఈ రోడ్డులో ఇప్పటికే పలు ప్రమాదాలకు గురై ప్రజలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోక తప్పడం లేదని అన్నారు. సీతానగరం గ్రామ సర్పంచ్ కోండ్రపు ముత్యాలు మాట్లాడుతూ గత 16 నెలలుగా ఎమ్మెల్యే బత్తుల,తెదేపా ఇంచార్జ్ బొడ్డు మండలంలో ఎంతవరకూ అభివృద్ధిని మొదలు పెట్టారని ప్రశ్నిస్తున్నానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పూర్తిచేసిన క్రీడా వికాస కేంద్రాన్ని నేటికీ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కనీసం 30% పనులను పూర్తి చేసి క్రీడాకారులకు అప్పగించని సందర్భం నేటికీ ఏర్పడిందని అన్నారు. అభివృద్ధి చేస్తామంటూ ముందుకు వచ్చిన నియోజకవర్గ నాయకులు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉందని అన్నారు. గత రెండు నెలలుగా సత్య సాయి వాటర్ లేకపోవడంతో ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయని అన్నారు. మంచినీళ్లు లేక అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. ఈ వాటర్ ని నమ్ముకున్న పలు ప్రభుత్వ హాస్టల్స్ విద్యార్థులు మంచినీళ్లు లేక ఎదురుచూస్తున్నారని అన్నారు. మండల ప్రజలకు న్యాయం జరగాలంటే రఘుదేవపురం రహదారి రోడ్డు పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెదపాటి రమేష్ (డాక్టర్ బాబు),వెన్నెల అప్పలనాయుడు,పిచ్చుకుల విజయ్,తాడేపల్లి వెంకట్రావు,పిండి రాధాకృష్ణ,అధికారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెదుళ్ళపల్లి పి ఏ సి ఎస్ లో అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నా పట్టించుకోని అధికారులు

బిజెపి రాజానగరం ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం వెదుళ్ళపల్లి గ్రామంలోని పిఏసిఎస్ కార్యాలయం నందు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం విధితమే. దీనిపై బీజేపీ రాజానగరం ఇంచార్జ్ మరియు వెదుళ్ళపల్లి పిఏసిఎస్ మాజీ ప్రెసిడెంట్ నీరుకొండ వీరన్న చౌదరి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా అవినీతి ఆరోప ణలు వినిపిస్తున్న అధికారులు కాలయాపన చేసి అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం ఒక కోటి 30 లక్షల నిధులు దుర్వినియోగం అయినట్లు ముగ్గురు అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందని, 60 లక్షల రూపాయలు రికవరీ కాగా 70 లక్షల రూపాయలు రికవరీ చేస్తామని అలా కాని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారని, కానీ 32 మంది రైతులు డీఫాల్టర్స్ గా ఉండగా ఈ 60 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమ చేసి తక్షణమే మళ్లీ వారు రుణాలు పొందే విధంగా అవకాశం కల్పించాలని అధికారులు చేసే తప్పిదాలు కారణంగా సొసైటి ప్రతిష్టలు దెబ్బతింటున్నాయని అన్నారు. ఈ సొసైటీ ఎప్పుడూ అవినీతి మరకలు లేవు. గతంలో ఇదే గ్రామం నుంచి సమితి ప్రెసిడెంట్ ను ఎమ్మెల్యేగా ఎన్నుకున్న రాజకీయ చైతన్యం కలిగిన గ్రామంగా ఉన్న మా ఊరి ప్రతిష్టను సొసైటీ కారణంగా మా ఊరి ప్రతిష్ట దిగజారిందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. రైతుల పాలిట దేవాలయంగా భావించే సొసైటీలను ఈ విధంగా చేయడం సమంజసం కాదని, అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని నీరుకొండ వీరన్న చౌదరి తెలిపారు.

## సత్యకిషోర్ అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టాలి.

– మహిళా కమిషన్ చైర్పర్సన్ ఖండవల్లి లక్ష్మీ.



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల సోషల్ మీడియాలో కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యకిషోర్ పై అవినీతి ఆరోపణలు వైరల్ అవుతున్న వార్తా కథనాలపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తగు విచారణ చేపట్టాలని మహిళా కమిషన్ చైర్పర్సన్ ఖండవల్లి లక్ష్మీ పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్థాయిలో ఉన్న సత్యకిషోర్ పై వచ్చిన ఆరోపణల విషయంలో ఉన్నతాధికారులు స్పందించకపోవడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కోరుకొండ సర్కిల్ పరిధిలో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు, బాధిత మహిళల పట్ల పక్షపాతంగా వ్యవహరించినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నా యన్నారు. వివిధ పత్రికల్లో జోరుగా వైరల్ అవుతున్న అవినీతి ఆరోపణలపై జిల్లా ఎస్పీ స్పందించి, తగు విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేయాలన్నారు. బాధితులు మహిళాకమిషన్ ను ఆశ్రయిస్తే, మహిళా కమిషన్ బాధితురాలు తరపున పోరాడి, న్యాయం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. బాధితులకు న్యాయం చేయడమే తన ఆకాంక్ష అన్నారు.

## బత్తుల బలరామకృష్ణకు ఆజన్మాంతం ఋణపడి ఉంటాను సీతానగరం సొసైటీ చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం, సీతానగరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) చైర్మన్ గా మట్ట వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. రాజమండ్రిలోని బత్తుల బలరామకృష్ణ స్వగృహమునకు వెళ్లి, బత్తుల బలరామకృష్ణకు పుష్పగుచ్ఛం ఇచ్చి కృత్ణతలు తెలిపి, ఆజన్మాంతం ఋణపడి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన,టిడిపి,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులకు జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**హెచ్ ఆర్ డి సభ్యుడు నేదునూరి వీర్రాజు డిమాండ్**



**అయినవిల్లి విశ్వం వాయిస్ న్యూస్ :** దళితులకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలనిహెచ్ ఆర్ డి సభ్యుడు నేదునూరి వీర్రాజు ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి మానవత్వం మరిచి, తన కాన్వాయ్ ఢీకొని వృద్ధ దళితుడు సింగయ్యను ప్రాణాలు కోల్పోయేలా చేసి, ఆ విషాద ఘటనను దాచిపెట్టేందుకు చేసిన కుప్పిగంతులు, వైసీపీ పార్టీ ఆడిన ఆ బొంకు రాజకీయాన్ని రాష్ట్ర ప్రజలందరూ కళ్లారా చేశారని నేదునూరి వీర్రాజు పేర్కొన్నారు . ఆసమయంలో కూడా మా కార్యకర్తని మేమే చంపుకున్నా ఏమైంది? అని నిస్సిగ్గుగా మాట్లాడటం, దళితుల ప్రాణాలకు, గౌరవానికి వైసీపీ పార్టీ ఎంత విలువ ఇస్తుందో స్పష్టంగా అర్థమవుతుందని వీర్రాజు తెలిపారు జగన్ మోహన్ రెడ్డి చేత, వారి అనుచరుల చేత దళితులు కేవలం చంపించుకోవడానికి, దాడులు చెయ్యించుకోవడానికీ, అవమాన పడడానికి మాత్రమే ఆపార్టీలో దళితులు ఉన్నారని వైసీపీ అధినాయకుడు, ఆ పార్టీ నాయకుల ఉద్దేశ్యమా? దళితుల ప్రాణాలకు రక్షణ లేదా? అని వీర్రాజు నిగ్గదీసారు . అదే ధోరణిలో తిరుపతిలో మళ్లీ బయటపడింది. భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు అనిల్ రెడ్డి, దినేష్ రెడ్డి మరో వ్యక్తి ముగ్గురు కలిసి ఒక దళిత యువకుడిని గదిలో బంధించి క్రూరంగా దాడి చేశారులని అన్నారు. స్పృహ కోల్పోయేలా అమానుషంగా దాడి చేయడమే గాక అతన్ని కొడుతున్నప్పుడు వీడియోలు చిత్రీకరించి, బాధితుడి తండ్రికి పంపి పైశాచిక ఆనందం పొందుతారా? అని వీర్రాజు ప్రశ్నించారు. పైగా సిగ్గు లేకుండా మేము క్షమాపణ చెప్పాం, మీకేం సమస్య? అని మాట్లాడతారా, ఈ సంఘటన వైసీపీ నాయకత్వంలోని నిర్లక్ష్య , అహంకారాన్ని బయటపడుతుందని వీర్రాజు తెలిపారు . ఇలాంటి దాడులు ఒక వ్యక్తిపై జరిగిన హింస మాత్రమే కాదు. ఇటువంటి సంఘటనలు యావత్తు దళిత సమాజాన్ని అవమానపరచే, భయపెట్టే ప్రయత్నాలే తప్ప మరోకటి కాదని అన్నారు. తప్పు చేస్తే కొట్టడానికి, తప్ప తాగి కొట్టడానికి తేడా ప్రజలకు తెలియదా?అయినా తప్పు చేస్తే కొట్టేహక్కు మీకు ఎవరిచ్చారు , వైసీపీ ఈ బొంకు రాజకీయాలు మానుకుంటే మంచిదని వీర్రాజు తెలిపారు. పల్నాడులో దళిత వృద్ధుడు సింగయ్య తలను నిమ్మకాయ నలిపినట్లు తన కారు టైరు కింద నలిపి జగన్ పొట్టనపెట్టుకున్నారు. తర్వాత అతని భార్యను బెదిరించి తప్పుడు స్టేటెమెంట్స్ ఎలా ఇప్పించారో, ఇప్పుడు కూడా అదే పందాను జగన్ రెడ్డి అనుసరిస్తున్నాడు. వైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైంది. అధికారంలో ఉన్నప్పుడు దళితులపై హింస, దౌర్జన్యం, అక్రమ కేసులు నడిపారు. ఇప్పుడు అధికారంలో లేనప్పటికీ అదే తీరు, అదే హింస కొనసాగిస్తారా ? అన్ని ప్రశ్నించారు. దళిత హక్కులు, భద్రత, గౌరవం పట్ల వైసీపీ కి గౌరవం లేదని, ప్రజాస్వామ్యం పేరుతో క్రూర రాజకీయాలు చేస్తున్నారని యావత్తు రాష్ట్ర ప్రజలందరికీ అర్థమైందని నేదునూరి వీర్రాజు తెలిపారు. తక్షణమే వైయస్ జగన్మోహన్ రెడ్డి దళితులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# జగన్ దళితులకు క్షమాపణ చెప్పాల్సిందే

**ఎం ఎల్ ఏ ఆనందరావు**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కేంద్రం టి డి పి ఆఫీస్ లో జరిగిన మీడియా సమావేశంలో అమలాపురం ఎం ఎల్ ఏ ఆనందరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు దళితుల మీద జరుగుతున్న దాడులు ముఖ్యమంత్రి కి లెక్కలేదని మొన్న సాక్షాత్తు జగన్ మోహన్ రెడ్డి వాహనం క్రింది దళిత వై సి పి కార్యకర్త పడి ప్రాణాలు పోగొట్టుకున్నప్పటికీ ఏమాత్రమూ మానవత్వం కూడా లేకుండా ప్రాణాలు పోయింది మా వై సి పి కార్యకర్తె కదా కూటమి ప్రభుత్వానికి నొప్పి ఏమిటి అని జగన్ అంటున్నారంటే దళితులు పట్ల ఆయనకి ఉన్న చునకన భావాన్ని బయట పెట్టడమే అని ఆనందరావు అన్నారు నిన్న తిరుపతిలో జరిగిన మరో ఘటనలో భూమన కరుణాకర్ రెడ్డి అతని అనుచరులు అనిల్ రెడ్డి దినేష్ రెడ్డి మరొకరు కలిసి దళిత యువకున్ని ఒక గదిలో బంధించి అతన్ని చిత్రహింసలకు గురి చేసి వీడియో తీసి బాధితుడి తండ్రికి ఆ వీడియో పంపారంటే దళితుల పట్ల జగన్ మోహన్ రెడ్డికి ఉన్న చిత్త శుద్ధి ఏమిటి అనేది అర్థం అవుతుంది ఇంకా కొంత మంది దళితులు జగన్ ను నమ్ముకుని మోసపోతున్నారని మీ వై సి పి చర్యలు ఇలాగే దళితుల పట్ల కొనసాగితే దళిత వర్గం మొత్తం జగన్ మోహన్ రెడ్డి కి బుద్ధి చెప్పే రోజులు వస్తాయని ఆనందరావు హెచ్చరించారు ఇప్పటికైనా జరిగిన ఘటనలకు దళితులకు జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడి సోంబాబు పెచ్చెట్టి విజయలక్ష్మి కర్రి దత్తుడు అధికారి బాబ్జీ పాల్గొన్నారు

# ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి



ఖమ్మం: మ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి కృష్ణ, గోదావరి జలాలను వినియోగించుకుంటూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాగార్జునసాగర్ 3వ జోన్ లో ఉన్న ఆయకట్టుకు రెండవ జోన్ నుంచి సాగు నీరు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పాలకులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు. మధిర ప్రాంతంలో కట్టలేరు, వైరా, మున్నెరు నదులు ప్రవహిస్తున్నా నీరు మనకు అందలేదని అన్నారు. కట్టలేరు ప్రాజెక్టు ఆధునికరణ పూర్తి చేశామని అన్నారు. 2012 ప్రాంతంలో జవహర్ ఎత్తిపోతల పథకానికి మంజూరు ప్రతిపాదనలు సమర్పించామని, గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం దృష్టికి జరిగిందని అన్నారు. మధిర ప్రాంతంలో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడి ఉన్నారని, నీటిని సద్వినియోగం చేసుకుంటేనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చిరకాలం గుర్తుండే అద్భుతమైన ప్రాజెక్టుకు నేడు శంకుస్థాపన చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పాలేరు నుంచి సత్తుపల్లి వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారానే పంటలు పండుతున్నాయని అన్నారు. ప్రతి రోజూ 11 టీఎంసీల నీరు ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా పనులు చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 20 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు సాగు నీరు అందేలా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. జలవనరుల శాఖ నుంచి కోర్టు వరకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ రాయలసీమ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 7 మండలాలను ఏపి కు కట్టబెట్టడం అన్యాయమని అన్నారు. బనకచర్ల గురించి ఆలోచించాలని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్రూలకులు మోసం చేశారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని అన్నారు. వరి పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. చేస్తున్నామని అన్నారు. వైద్య , విద్యా, వ్యవసాయ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. తక్కువ ఖర్చు 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే దిశగా జవహర్ ఎత్తిపోతల పథకం ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బలోపేతం చేయాలని ఆయన కోరారు. లినీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం ప్రాంతంతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. మధిర ప్రాంతానికి గేమ్ చేంజర్ జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, వైరా నదిలో 120 రోజులలో 4 టీఎంసీలు ఎత్తిపోసెలా ఈ ప్రాజెక్టు రూప కల్పన చేశామని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 190 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉంటుంద గత పాలకులు చేసిన అస్తవ్యస్త పాలన కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందని, అటువంటి సమయంలో ఆర్థిక శాఖ, విద్యుత్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ సీఎం అద్భుతంగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని, అదే సమయంలో పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పుష్కలంగా గోదావరి నది జలాలు తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనక చర్లఅడ్డుకుంటామని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, దిండి, సీతారామ, పాలమూరు, దేవాదుల ఇస్తున్నామన్నారు. రూ. 1200 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, జోన్ 3 లో ఉన్న బ్రాంచీ కేనాల్ మీద మధిర, ఎర్రుపాలెంలో 33 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా నీరు సరిగ్గా అందక రైతులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు. 630 కోట్ల 30 లక్షల రూపాయలను ఖర్చు చేసి జవహర్ ఎత్తిపోతల పథకం నిర్మించడం ద్వారా ఆంధ్ర తో సంబంధం లేకుండా జోన్ 3 ఆయకట్టు జోన్ 2 పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు.

**గోదావరి నీటిని పాలేరు తీసుకొని వచ్చి కృష్ణా నది**

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ సీఈ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబాజీపేటలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**రికార్డు లేని 20 వాహనాలు స్వాధీనం**



**అంబాజీపేట విశ్వం వాయిస్** అంబాజీపేట గ్రామం మెట్ల కాలనీ లో పోలీసులు ఆదివారం తెల్లవారుజామున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో పి.గన్నవరం సి.ఐ ఆర్.భీమరాజు పర్యవేక్షణలో సుమారు 25 మంది సిబ్బందితో ఈ తనిఖీలు చేపట్టారు. ఈతనిఖీల్లో రికార్డు లేని 20 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సరైన పత్రాలు చూపిస్తే వాహనాలను తిరిగి ఇస్తామని, లేకపోతే వాటిని బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగిస్తామని సీఐ భీమరాజు స్పష్టం చేశారు. మారుమూల గ్రామాల్లో సారాయి, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు నివారించేందుకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు తరచుగా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలలో అంబాజీపేట ఎసై చిరంజీవి, ట్రైనింగ్ ఎసై గుబ్బల సోమేంద్ర తో పాటు ఎఎసైలు, హెచ్‌సిలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## బి సి లకు బార్ల లోను బ్రాంది షాపులలోనూ 10%రిజర్వేషన్



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** కూటమి ప్రభుత్వం బీసీలకు లిక్కర్ షాపులలో బార్లలో 10% రిజర్వేషన్ అమలు చేసినందుకు గాను ఈరోజురావులపాలెం టిడిపి క్యాంప్ కార్యాలయం వద్ద రాష్ట్రముఖ్యమంత్రిశ్రీ నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమం రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో ... భాగంగ ముఖ్య అతిథిగా యువనాయకులు శ్రీ బండారు సంజీవ్ పాల్గొన్నారు మరియు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేత శ్రీనివాస్ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దే ఆదినారాయణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది కార్పొరేషన్ డైరెక్టర్లు మాట్లాడుతూ గీత కార్మికుల కి బ్రాందీ షాపు, బార్లలో 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినందుకు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు
ఈ సందర్భంగా నీరా ప్రాజెక్ట్,, చంద్రన్న భీమా 10 రూపాయలు కి 10 లక్షలు భీమా ,,ఆదరణ పథకం అమలు చేయాలని ఈ సందర్భంగా గీత కార్మికులందరూ ఆదర్యంలో కోరారు.... ఈ కార్యక్రమం లో గుత్తుల పట్టాభి రామారావు , కాసా విజయ్ సాగర్, కేతా రాంబాబు చెల్లుబోయిన శ్రీను గూడెళ్ళ నాగేంద్ర కోట వెంకటేశ్వర రావు, మసకపల్లి శ్రీను, పోలవరపు శ్రీనివాస్ ,కూడుపూడి వెంకటేశ్వర్లు, దేవగుప్తాపు దుర్గా రావు నాలుగు మండల, నియోజక వర్గ బీసీ నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా గుత్తుల అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండలం వక్కలంక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, వక్కలంక గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తుల అరుణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లయ్య ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ముక్కామల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి నరేష్ పాల్గొన్నారు.

## కరాటే టోర్నమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించిన దేశం నాయకులు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో పవర్ కిక్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ వారు సెప్టెంబర్ 14 తారీకున నిర్వహించనున్న ఐదవ ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోస్టర్ ను, ఛాంపియన్షిప్ ట్రోఫీ ని, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంధం పల్లంరాజు చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ పడాల అంజి తెలిపారు ఈ పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 1000 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ కరాటే పోటీలో పాల్గొంటున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ చిక్కం సురేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ సెక్రటరీ ఎ రవి . జనసేన నాయకురాలు కె మానస, ఈదరపల్లి ఎంపీటీసీ అడపా సత్తిబాబు, దొంగ శ్రీను మరియు ఇందుగుల ఆనంద్ తేదితరులు పాల్గొన్నారు

# టాప్-3 దిశగా.. భారత్

-మొదటిపేజీ తరువాయి



చూసిందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ పోటీ పడటమే గాక నాయకత్వం కూడా వహించాలని ఆకాంక్షించారు. మన నగరాలు స్మార్ట్‌గా, వేగంగా, సమర్థంగా ఉన్నప్పుడు మాత్రమే మనం అభివృద్ధి చెందుతామని అన్నారు. 21వ శతాబ్దంలో నగర ప్రాజెక్టులు, నగరాల మౌలిక సదుపాయాలు అత్యంత అవసరమని అన్నారు. 11 ఏళ్ల క్రితం ఆర్థిక పరంగా దేశం పదోస్థానంలో ఉండేదని, ప్రస్తుతం నాలుగో స్థానానికి ఎదిగిందని అన్నారు.

**ఈ మూడు రంగాల్లో వేగంగా వృద్ధి**

2014 నాటికి మన దేశంలో ఐదు నగరాల్లో మాత్రమే మెట్రో రైల్వే సేవలు పరిమితంగా ఉండేవని మోదీ పేర్కొన్నారు. ఇప్పుడు 24 నగరాల్లో 1000 కిలో మీటర్లకు పైగా మెట్రో నెట్‌వర్క్ విస్తరించిందని చెప్పారు. "2014కు ముందు దేశంలో దాదాపు 20,000 కి.మీ. రైలు మార్గాన్ని విద్యుద్దీకరించారు. గత 11 సంవత్సరాల్లో ఎన్డీయే ప్రభుత్వంలో 40,000 కి.మీ.కు పైగా రైలు మార్గాన్ని విద్యుద్దీకరించాం. 2014 నాటికి దేశంలో 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు ఆ సంఖ్య 160కు పైగా పెరిగింది. జలమార్గాలను కూడా ఇదే రీతిలో అభివృద్ధి చేశాం. 2014 నాటికి కేవలం 3 జాతీయ జలమార్గాలు పనిచేస్తుండగా, ఇప్పుడు ఈ సంఖ్య 30కి పెరిగింది" అని మోదీ వివరించారు.

**3 వందే భారత్ రైళ్లు ప్రారంభం**

ఒకరోజు బెంగళూరు పర్యటనలో భాగంగా మూడు వందేభారత్ రైళ్లతో పాటు ఎల్లోలైన్ మెట్రో సేవలను మోదీ జాతికి అంకితం చేశారు. బెంగళూరు నుంచి బెళగావి నగరానికి వందేభారత్ రైలుకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఇదే వేదికగా అమృత్‌సర్ నుంచి మాతా వైష్ణోదేవికత్రాకు, నాగ్‌పూర్ నుంచి పుణెకు వందేభారత్ రైళ్లను వర్చువల్‌గా ప్రారంభించారు. బెంగళూరు నగరానికి తలమానికంగా ప్రధానంగా ఐటీ కంపెనీలు, పారిశ్రామికవాడలకు అనుబంధమైన ఆర్‌వీరోడ్డు–బొమ్మసంద్ర మధ్య ఎల్లోలైన్ మెట్రో సేవలను ప్రధాని ప్రారంభించారు. ఎలక్ట్రానిక్ సిటీలో మెట్రో ఫేజ్–3 జేపీనగర్ 4వ స్టేజ్ నుంచి కనకపుర అవుటర్ రింగ్ రోడ్డు దాకా, మాగడి రోడ్డు హెసహళ్లి నుంచి కడబగెరె దాకా 44.65 కిలోమీటర్ల మెట్రో నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

**మెట్రోకు 87% రాష్ట్ర నిధులే: సిద్దరామయ్య**

మెట్రో ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం 87.37న ఖర్చు చేస్తుండగా కేంద్రం వాటా 12.63న మాత్రమేనని కర్ణాటక సీఎం సిద్దరామయ్య తెలిపారు. ఎలక్ట్రానిక్ సిటీలో జరిగిన సమావేశంలో ప్రధాని సమక్షంలోనే మఖ్యమంత్రి మెట్రో ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా పెరుగుతోందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో ఖర్చు చేయాల్సి ఉందని, 12 శాతం మాత్రమే కేంద్రం భరిస్తోందని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2014కు ముందు కర్ణాటకకు రైల్వే బడ్జెట్‌లో రూ.835 కోట్లు మాత్రమే కేటాయించారని, మోదీ ప్రధాని అయ్యాక ప్రస్తుతం 7500 కోట్లకు పెంచారని తెలిపారు. మరోవైపు, వేగంగా అభివృద్ధి చెందుతున్న బెంగళూరు ప్రగతికి ప్రత్యేక గ్రాంటు ఇవ్వాలని మోదీని, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కోరారు. బెంగళూరులో నీటి సరఫరా, చెత్త సేకరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.1.5 లక్షల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో అత్యధికంగా పన్నులు చెల్లించే రాష్ట్రాల్లో కర్ణాటక రెండో స్థానంలో ఉందని, కేంద్ర ఖజానాకు సుమారు 4.5 లక్షల కోట్లు సమకూరుస్తోందని వివరించారు.

**ఎల్లరిగూ నమస్కార: మోదీ**

ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా బెంగళూరుకు వచ్చానని మోదీ అన్నారు. కన్నడిగులను ఆకట్టుకునేలా కన్నడ భాషలో 'ఎల్లరిగూ నమస్కార' (అందరికీ నమస్కారం) అంటూ ప్రసంగం ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్‌లో బెంగళూరు, ఇక్కడి యువత కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశంలో ఐటీ, రక్షణ రంగాల్లో స్వావలంబన సాధించడంలో బెంగళూరు పాత్ర కీలకమని కొనియాడారు. ప్రపంచ ఐటీ రంగంలో బెంగళూరుది ప్రత్యేక స్థానమని అన్నారు. ప్రస్తుతం బెంగళూరు దేశంలో అతి పెద్ద మెట్రో సంచారం గల రెండో నగరమని అన్నారు. ప్రధాని మోదీ నగరంలోని జయనగర్ రాగిగుడ్డ స్టేషన్ నుంచి ఎలక్ట్రానిక్ సిటీ దాకా మెట్రోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, కార్మికులు, మెట్రో అధికారులతో ముచ్చటించారు.

# మన ఆదాయం పెరిగింది!

కాలం వేగంగా పరుగెడుతోంది. అందుకు తగ్గట్టుగా సాంకేతికంగానే కాదు, ఆర్థికంగానూ మార్పులను చూస్తున్నాం. ప్రజల జీవన ప్రమాణాలు చాలా మెరుగయ్యాయి. సగటు ఆదాయాలూ పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 1987లో అల్పాదాయ దేశాలు 49 ఉంటే.. 2024 నాటికి ఈ సంఖ్య దాదాపు సగానికి వచ్చిందంటే అభివృద్ధి దిశగా ఏ స్థాయిలో మార్పులొచ్చాయో అర్థం చేసుకోవచ్చు. మనదేశం గత 20 ఏళ్ల కాలంలో విశేష పురోగతి సాధించింది. ప్రపంచ బ్యాంకు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఒకప్పుడు అల్పాదాయ దేశాల జాబితాలో ఉన్న మనదేశం.. 2007లోనే దిగువ మధ్య ఆదాయ దేశంగా అవతరించడం విశేషం. 1987లో అల్పాదాయ దేశాల జాబితాలో ఉన్న దక్షిణాసియాలోని ఆరు దేశాల్లో 2024 నాటికి అయిదు దేశాలు దిగువ మధ్య దేశాల జాబితాలోకీ, ఒకటి ఎగువ మధ్య దేశాల జాబితాలోకీ చేరాయి. 37 ఏళ్లలో అల్పాదాయ దేశాల సంఖ్య సగానికి పడిపోవడం ప్రజల ఆదాయాల పెరుగుదల తీరుతెన్నులకు అద్దం పడుతోంది. ఇక ఎగువ మ ధ్య తరగతి దేశాలు 28 నుంచి 54కు చేరాయి. అధిక ఆదాయ దేశాల సంఖ్య 41 నుంచి రెండింతలకుపైగా దూసుకెళ్లి 87 అయ్యాయి.

తగ్గిన పేదలు..: 2004%–%24 మధ్య ఎగువ మధ్య ఆదాయ గ్రూప్ దేశాల జనాభా 8.9 నుంచి 34.7%కి ఎగబాకడం గమనార్హం. 2004లో అల్పాదాయ గ్రూప్ దేశాల్లో నివసించిన జనాభా 37.4% ఉండగా.. రెండు దశాబ్దాల్లో ఇది 7.6%కి దిగొచ్చింది. అయితే యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలు ఆదాయాల్లో ఒక మెట్టు దిగేలా చేస్తాయనడానికి సిరియా, యెమెన్ ఉదాహరణ. 2017లో తక్కువ%–%మధ్య ఆదాయ గ్రూప్ నుంచి ఇవి అల్పాదాయ గ్రూప్‌నకు వచ్చాయి.

నాలుగు గ్రూపులుగా..: ప్రపంచంలోని దేశాలను.. ప్రపంచ బ్యాంకు ఏటా తలసరి స్థూల జాతీయ ఆదాయం (జీఎన్ఐ) ఆధారంగా అల్ప, దిగువ%–%మధ్య, ఎగువ%–%మధ్య, అధిక%–%ఆదాయ దేశాలుగా వర్గీకరిస్తోంది. 2025%–%26 (2025 జూలై%–%2026 జూన్) సంవత్సరానికిగాను ప్రపంచవ్యాప్తంగా 216 దేశాల జాబితా విడుదల చేసింది. తలసరి జీఎ న్ ఐ అనేది విదేశీ సంపాదనతో సహా ఏదైనా దేశంలోని జనాభా సగటు ఆదాయానికి కొలమానం. రాయితీ రుణాలకు ఏ దేశాలు అర్హమైనవో నిర్ణయించడానికి సగటు ఆదాయాలను ప్రపంచ బ్యాంకు పరిగణనలోకి తీసుకుంటోంది.



యూరప్, మధ్య ఆసియా: 1987%–%2024 మధ్య తక్కువ ఆదాయ దేశం ఒక్కటీ లేదు. అధిక ఆదాయ దేశాల శాతం 71 నుంచి 69కి తగ్గింది.

తూర్పు ఆసియా, పసిఫిక్: 1987లో 26% దేశాలు తక్కువ ఆదాయ గ్రూప్‌లో ఉండగా.. 2024 నాటికి కేవలం 3%కి తగ్గాయి.

లాటిన్ అమెరికా, కరేబియన్: తక్కువ ఆదాయ దేశాలు 2 నుండి సున్నాకి వచ్చాయి. అధిక ఆదాయ దేశాలు 9% నుంచి 46%కి పెరిగాయి.

మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా: తక్కువ ఆదాయ దేశాలు 2 నుండి 3కి పెరిగాయి. అధిక ఆదాయ దేశాలు 35%కి చేరాయి.

సబ్%–%సహారన్ ఆఫ్రికా: తక్కువ ఆదాయ దేశాలు 75% నుండి 45%కి తగ్గాయి. ఒక దేశం అధిక ఆదాయ గ్రూప్‌లో చేరింది.

# చదరంగంలా ఆపరేషన్ సిందూర్

**సంప్రదాయ యుద్ధాలకు ఇది భిన్నం: ఆర్మీ చీఫ్ ద్వివేది**

న్యూఢిల్లీ

ఆపరేషన్ సిందూర్ వంటి సైనిక చర్య తమకు కొత్త అనుభవం అని, సంప్రదాయ యుద్ధాలకు ఈ తరహా ఆపరేషన్లు భిన్నమైనవని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. ఆపరేషన్ కొనసాగిన నాలుగు రోజులూ తమకు పరిస్థితి కొత్తగానూ, సంక్లిష్టంగానూ అనిపించిందన్నారు. ఎత్తుకు పైఎత్తు వేస్తూ ఒకరకంగా చదరంగంలాగా ఈ ఆపరేషన్ సాగిందని ఉపేంద్ర ద్వివేది వ్యాఖ్యానించారు. "సంప్రదాయ యుద్ధంలో సర్వశక్తులు ఒడ్డి పోరాడతాం. ఉన్న అన్ని వనరులను ఉపయోగిస్తాం. తిరిగి వస్తే వచ్చినట్లు... లేదంటే లేదు. కానీ... ఆపరేషన్ సిందూర్ అలా కాదు! శత్రువు తదుపరి అడుగు ఏమిటో తెలియదు. మనం ఏం చేస్తామో వాళ్లకూ తెలియదు. వాళ్లు ఒక ఎత్తు వేస్తే... మనం దానికి పైఎత్తు వేశాం. ఇది సరికొత్త పోరాట పంథా!" అని ద్వివేది పేర్కొన్నారు. యుద్ధం సుదీర్ఘకాలంపాటు కొనసాగుతుందని భావించినప్పటికీ... టెస్ట్ మ్యాచ్ నాలుగు రోజులకే ముగిసిందని వ్యాఖ్యానించారు. అదే సమయంలో... మనమంతా త్వరలోనే మరో 'యుద్ధం' చేయాల్సి ఉంటుందని... అందుకు సిద్ధంగా ఉండాలని.. బహుశా అది 'కాలు కదపకుండా చేసేది' అని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు.



**సిందూర్ వేళ సైన్యానికి సంపూర్ణ స్వేచ్ఛ**

ఆపరేషన్ సిందూర్ విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, ప్రభుత్వంవైపు నుంచి ఇలాంటి స్పష్టత, విశ్వాసం చూడటం ఇదే మొదటిసారని, దీంతో... క్షేత్రస్థాయిలో సమర్థంగా వ్యవహరించే అవకాశం లభించిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. "ఏప్రిల్ 25న మేం ఉత్తర కమాండ్‌ను సందర్శించాం. ఆపరేషన్ సిందూర్ ప్రణాళికను రూపొందించాం. 9ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా ఎంచుకున్నాం. అందులో... ఏడింటిని ధ్వంసం చేశాం. ఈ దాడిలో పెద్దసంఖ్యలో ఉగ్రవాదులు మరణించారు. ఈ దాడులను వాళ్లూ ఊహించలేదు" అని ఆయన వివరించారు. "పాకిస్థాన్‌తో ఎలాంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. జవాను స్థాయిలో సాంకేతికత అందుబాటులోకి రావాలి. ఇండియన్ ఆర్మీలో 12 లక్షల మంది సైనికులున్నారు. ప్రతి ఒక్కరి చేతిలో డ్రోన్ ఉండాలి. ఇదే... 'ఈగల్ ఆన్ ది ఆర్మ్'" అని ఆయన పేర్కొన్నారు.


## ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై కాంగ్రెస్ కసరత్తు




న్యూఢిల్లీ

త్వరలో జరగనున్న ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు ప్రారంభించింది. విపక్షాలకు చెందిన 'ఇండియా'కూటమి తరపున ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయా పార్టీల నేతలతో సంప్రదింపులు జరుపుతు న్నారు. ఈ మేరకు గత గురువారం కూటమి నేతలతో ఈ విషయంపై చర్చించినట్లు సమాచారం. ఉమ్మడి అభ్యర్థి విషయంలో ఏకాభిప్రాయం కోసం నేతలతో విస్తృతం చర్చలు కొనసా గిస్తున్నారు. కాగా, నేడు సోమవారం రాత్రి ఢిల్లీ లోని హొటల్ తాజ్‌లో కూటమి పార్టీల పార్లమెంటు సభ్యులకు ఖర్గే విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై చర్చించి వారి అభిప్రాయాలను తీసుకుంటారు. అయితే, ఎన్డీఏ తన అభ్యర్థిని ప్రకటించిన తర్వాతే విపక్షాల అభర్థిని ప్రకటించాలని ఇండియా కూటమిలోని ఒక వర్గం ఇప్పటికే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు ఉభయసభల్లో 422 మంది, విపక్ష (ఇండియా) కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఎన్డీఏ అభ్యర్థి విజయం ఖాయమని స్పష్టంగా తెలుస్తోంది. అయినా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేయాని, బలం లేకున్నా బరిలో ఉండాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఫలితంతో సంబంధం లేకుండా బలమైన సందేశాన్ని పంపే ఉద్దేశంతోనే ఇండియా కూటమి పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఉమ్మడి అభర్థిని నిలబెట్టడంపై సమష్టి నిర్ణయం కోసం ప్రయత్నా లు జరుగుతున్నాయని సంబంధిత వర్గాలు అంటున్నాయి.

## భారత వృద్ధిని ఓర్వడం లేదు



భోపాల్

తామే అందరికీ బాస్ అనుకునేవారు భారత వృద్ధిని ఓర్వడం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఉద్దేశించి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ మండిపడ్డారు. ఎవరు ఏం చేసినా భారత్ సూపర్ పవర్‌గా మారడాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. ఆదివారం మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో రైల్వే ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడారు. "భారతదేశం అభివృద్ధి చెందుతుండటాన్ని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. అందరికీ తాను బాస్ అనుకునేవారు.. భారత్ ఇంత వేగంగా ఎలా అభివృద్ధి చెందుతోందని ఆశ్చర్యపోతారు. భారత్‌లో తయారయ్యే ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసినప్పుడు వాటి ధర పెరిగిపోయేలా చేయడంపైనే దృష్టిపెడతారు.." అని ట్రంప్‌ను ఉద్దేశించి విమర్శించారు. కానీ ఇప్పుడు భారత్ అభివృద్ధి చెందుతున్న వేగాన్ని చూస్తే.. ప్రపంచంలో ఏ శక్తి కూడా భారత్ సూపర్ పవర్ కాకుండా ఆపలేరని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ఒకప్పుడు ఆయుధాలు, ఇతర రక్షణ ఉత్పత్తుల కోసం విదేశాలపై ఆధారపడేవారమని, ఇప్పుడు రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించామని తెలిపారు. మన రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు వేగంగా పెరుగుతున్నాయన్నారు. మోదీ ప్రధాని అయిన సమయంలో భారత రక్షణ ఎగుమతులు రూ.600 కోట్లు అయితే.. ఇప్పుడు రూ.24 వేల కోట్లు దాటాయని చెప్పారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో 2014లో 11వ స్థానంలో ఉన్న భారత్.. ఇప్పుడు నాలుగో స్థానానికి చేరిందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, భారత్‌పై అడ్డగోలు సుంకాలతో అమెరికా వ్యవహరిస్తున్న తీరును కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తప్పుబట్టారు. "కొన్ని దేశాలు ఆర్థిక బలంతో, వారివద్ద ఉన్న ఆధునిక సాంకేతికతలను చూసుకుని ఇతర దేశాలపై దాదాగిరీ చేస్తాయి. అదే మన దేశం అంతకన్నా మంచి టెక్నాలజీలు, వనరులు సమకూర్చుకున్నా.. ఎవరిపైనా దాదాగిరీ చేయదు. ఎందుకంటే ప్రపంచమంతా క్షేమంగా ఉండాలనేది మన సంస్కృతి మనకు నేర్పింది.." అని గడ్కరీ పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీకి కర్నాటక ఎన్నికల అధికారి నోటీసులు!

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్నాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఓట్ల దొంగతనంపై ఆయన చేసిన ఆరోపణలకు సంబంధించి డాక్యుమెంటరీ ఆధారాలను సమర్పించాలని కోరారు. మహదేవపుర నియోజకవర్గంలోనే నకిలీ ఎంట్రీలు, ఫేక్ అడ్రస్‌లు, ఒకే చోట రిజిస్ట్రేషన్ ద్వారా 1,00,250 ఓట్లు దొంగిలించారని రాహుల్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈసీఐ డేటా ఆధారంగా 70 సంవత్సరాల ఓటరు శకున్ రాణి రెండుసార్లు ఓటు వేశారన్న రాహుల్ ఆరోపణలపై నోటీసుల్లో పేర్కొంది. సీఈవో కార్యాలయం ప్రాథమిక విచారణలో ఆమె ఒకేసారి మాత్రమే ఓటు వేసిందని పేర్కొంది. శకున్ రాణి లేదంటే.. మరెవరైనా సరే రెండుసార్లు ఓటు వేశారని మీరు నిర్ధారించిన సంబంధిత పత్రాలను అందించాలని.. తద్వారా వివరణాత్మకంగా విచారణ చేపట్టవచ్చని సీఈవో అన్బుకుమార్ నోటీసుల్లో పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ ప్రజంటేషన్‌లో చూపించిన టిక్ మార్క్ చేసిన పత్రం పోలింగ్ అధికారి జారీ చేసిన పత్రం కూడా కాదని వెల్లడైందని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు ఎన్నికలను ఈసీ కొరియోగ్రఫీ చేస్తోందని ఆరోపించారు. ఈ సమావేశంలోనే మహదేవపుర నియోజకవర్గంలో ఫేక్ ఓటర్ల నమోదు, ఫేక్ చిరునామాలు, ఒకే చోట బల్క్ రిజిస్ట్రేషన్ ద్వారా లక్షకుపైగా ఓట్లను దొంగిలించినట్లుగా రాహుల్ ఆరోపించారు. ఇది ఎన్నికల కమిషన్ డేటా అని.. ఈ సమాచారాన్ని ఎవరూ తిరస్కరించలేరన్నారు. అయితే, ఈసీని మరోసారి టార్గెట్ చేస్తూ వెబ్‌సైట్‌ను లాంచ్ చేశారు. ఇందులో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# బీసీ రిజర్వేషన్‌లకు కాంగ్రెస్ బీజేపీలు వ్యతిరేకం

**దేశం లో 43 ఏండ్ల పాటు బీసీ లకు రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుకున్న కాంగ్రెస్ బీజేపీ లు**

**బీఎస్పీ ద్వారానే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యం**

**బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం**




నిజామాబాద్:

దేశం లో రాష్ట్రములో బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ బీజేపీ లు వ్యతిరేకం అని,43 ఏండ్లపాటు దేశం లో బీసీలకు రిజర్వేషన్ లు అమలు కాకుండా కాంగ్రెస్ బీజేపీ లు కుట్ర చేశాయని బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు నిజామాబాదు జిల్లా కేంద్రం లో ని పార్టీ కార్యాలయం లో ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడరు. బీఎస్పీ ద్వారా మాత్రమే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమని బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు నిజామాబాద్ జిల్లా కేంద్రం లో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కి ముఖ్య అతిథి గా హాజరైనారు. నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి నారు. మహాపురుషుల చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అసెంబ్లీ ల వారీగా రివ్యూ చేశారు. ప్రతి అసెంబ్లీ నుండి హాజరైన వారు వారి వారి రిపోర్ట్ ఇచ్చారు. అనంతరం అయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటం వల్ల బహుజనులకు హక్కులు లభించాయి అన్నారు. రాష్ట్రము లో బీసీ కుల గణన చేసి 56% బీసీ ల జనాభా అని చెప్పి 42% రిజర్వేషన్ లు ప్రకటించిన ముక్యమంత్రి కి బీసీ రిజర్వేషన్ ల పట్ల చిత్త శుద్ధి లేదన్నారు . నాడు బీఎస్పీ పోరాటం పోరాటం వలన మండల్ కమిషన్ అమలు అయిందని అన్నారు. మండల్ కమిషన్ ని అడ్డుకోవడానికి బీజేపీ ఏబీవీపీ విద్యార్థులకు నిప్పు పెట్టి బీసీ రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన చేసిందని గుర్తు చేశారు. బీజేపీ రాజ్యాంగ రద్దు కోసం కుట్ర చేస్తుందని అన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం బహుజనులకు రాజ్యాధికారం కోసం ప్రజలు అందరూ బెహన్ జీ మాయావతి గారి నాయకత్వం లో పని చేయాలని అన్నారు. బీసీ లకు చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, బీసీ లకు స్థానిక సంస్థల్లో జనాభా దమాషా న రిజర్వేషన్ లు కల్పించాలని అయన డిమాండ్ చేశారు. బీఎస్పీ ని గ్రామ స్థాయి లో బలోపేతం చేసి, కమిటీ లలో యువకులకు బీసీ లకు బీఎస్పీ వల్లనే రాజ్యాంగం రక్షించబడుతుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మాట్లాడుతూ బహుజనులు రాజ్యాధికారం సాధించక పోతే శాశ్వత బానిసలుగా మారిపోతారని అన్నారు. పార్టీ ని బూత్ కమిటీ ల వరకు నిర్మించాలని అన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి గైని గంగాధర్ , రాష్ట్ర కార్యవర్గసభ్యులునీరడి ఈశ్వర్ జిల్లా అధ్యక్షులు సింగిడి పాండు అసెంబ్లీ ఇంచార్జిలు నీరడి రవి, యన్. శంకర్, యన్.లక్ష్మమాన్, అసెంబ్లీ నాయకులు సెక్టార్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## నాయిని యాదగిరిని పరామర్శించిన మైనంపల్లి హనుమంత్ రావు

రాష్ట్ర కార్యదర్శి, గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్,%వీ్రా% నాయిని యాదగిరి మరియు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ కోశాధికారి నాయిని తిరుపతి గార్ల మాతృ మూర్తి నిన్న మరణించిన విషయాన్ని తెలుసుకుని శోకసంద్రంలో మునిగిన వారిని మరియు వారి కుటుంబాన్నీ గజ్వేల్ పట్టణంలోని వారి నివాసంలో కలిసి వారిని ఓదార్చి దైర్యం చెప్పిన గౌరవనీయులు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు వారి వెంట మాజీ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి, మెదక్ జిల్లా %ఐజజ% అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు,%యూజజ% మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ ఇక్బాల్, సిద్ధిపేట జిల్లా %ాజ% విభాగం అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్,సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు మన్నే కృపానందం, చెట్టిపల్లి అనిల్ రెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు హనుమండ్ల నాగరాజు నేత, మండల అధ్యక్షులు యెర్ర రాజశేఖర్ రెడ్డి,,ఉపాధ్యక్షులు బాలయ్యగారి రాజు గౌడ్,మంగీనపల్లి మహేష్,నాయకులు మహమ్మద్ ఫరూఖ్ జానీ, ఆత్మా కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, నాయకులు మహమ్మద్ నదీమ్, పంజాల



రవి గౌడ్, సమీర్ ఈర్షద్, జమీర్, అనిల్, సాయి కుమార్, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

# సీఎం సీటుపై ఆశల పొంగులు..

హైదరాబాద్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అనివార్యమనేది మరోసారి తెరమీదికొ చ్చిందా? ప్రతిపక్ష నేత జోస్యం చెప్తున్నట్టు డిసెంబర్ లోపే మార్పు తథ్యమా? 'ఆయన ఎంతకాలం ఉన్నా మనోడైతే కాదు' అన్న ఆలోచనలో రాహుల్ గాంధీ ఉన్నారా? ఇటీవల డిన్నర్ పార్టీకి రాహుల్ గాంధీ అయనను పిలిచేందుకు అస్సలు ఇష్టపడలేదా? ఈసారి మార్పు తప్పదనే సంకేతాలు ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు అందుతున్నాయా? అవకాశం వస్తే అధిష్ఠానం ముందు సత్తా చాటాలని ఆ.. నంబర్ నేత అతార, పతారలు సిద్ధం చేసుకుంటున్నారా? కాలం కలిసి వస్తే సీఎం సీటుపై పాలు పొంగించాలని ఉబలాట పడుతు న్నారా? అంటే కాంగ్రెస్ వర్గాలు 'అవును' అనే అంటున్నాయి. ఓవైపు బీజేపీ నేతలు డిసెంబర్ లోపు ముఖ్యమంత్రిని మార్చుతారని బహిరంగంగానే ప్రకటిచడం, మరోవైపు మార్పు అనివార్యం అనే సంకేతాలు ఢిల్లీ కాంగ్రెస్ వర్గాల నుంచి వస్తుండటంతో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు, వచ్చే అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు సీనియర్ కాంగ్రెస్ నేతలు కొందరు ఎవరి ప్రయత్నాలు వారు మొదలు పెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. వీరిలో అగ్రకుల సామాజిక వర్గానికే చెందిన ఓ నేత సీనియర్లను సైతం తోసేసుకొని ముందుకు నడుస్తున్నట్టు కాంగ్రెస్ శ్రేణుల్లో ప్రచారం జరుగుతున్నది.అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా అటు పరిపాలన పరంగా గాని, ఇటు పార్టీ పరంగా గాని ఉత్సాహపూరిత వాతావరణం కనిపించడం లేదని ఏఐసీసీకి టీపీసీసీ నివేదించినట్టు తెలిసింది. హైడ్రా కూల్చివేతలతో మొదలైన కాంగ్రెస్ సర్కారు డ్యామేజీ.. బనకచర్లకు అనుకూల నిర్ణయంతో పాతాళానికి చేరిందని టీపీసీసీ ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం. మరోవైపు ఆయన రెండు పడవల మీద కాలేసి ముందుకుపోతున్నాడని, ఎప్పుడు పుట్టి ముంచి జంప్ అవుతాడోనని ఢిల్లీలోని కాంగ్రెస్ వర్గాలు హెచ్చరించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. పొరుగు రాష్ట్ర సీఎం ప్రభావం తెలంగాణ సీఎం మీద ఎక్కువగా ఉన్నదని, ఆయన డైరెక్షన్ లోనే మోదీని అనుసరిస్తున్నారని, ఇంకా ఆయనను నమ్ముకుం టే ఏ క్షణంలోనైనా వెన్నుపోటు పొడిచే ప్రమాదం ఉన్నదని నిఘా వర్గాలు చెప్పినట్టు తెలిసింది. జాగ్రత్త పడకపోతే ఇబ్బందుల్లో పడుతామని, హైదరాబాద్ నుంచి ఢిల్లీ దూత



పంపిస్తున్న నివేదికలు అదే అంశాన్ని స్పష్టం చేసినట్టు తెలిసింది.

### ఓన్ చేసుకోలేం కేసీ గారూ..

ఇటీవల రాహుల్ గాంధీ ఇండియా కూటమికి ఇచ్చిన విందుకు పిచిలిన చిట్టచివరి గెస్టు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముఖ్యనేతనే అని కాంగ్రెస్ వర్గాలు బహిరంగంగానే చెప్తున్నాయి. ఈ నెల 3న రాహుల్‌గాంధీ విందు కార్యక్రమం ఫిక్స్ కాగా 4న సాయంత్రం వరకు ఇండియా కూటమిలో ఉన్న ముఖ్యమంత్రులకు, కూటమిలోని పార్టీ కీలక నేతలకు ఆహ్వానాలు అందాయి. 5న సాయంత్రానికి కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు, ఏఐసీసీ నేతలకు, కాంగ్రెస్‌కు చెందిన ఇతర ప్రముఖులకు ఆహ్వానాలు అందినట్టు తెలిసింది. ఆయా తేదీల్లో తెలంగాణకు చెందిన నాయకుడు ఢిల్లీలో ఉన్నా రాహుల్‌గాంధీ మాత్రం విందుకు పిలవనట్టు తెలిసింది. ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మధ్యవర్తిత్వం చేసి ఆయనను కూడా విందుకు పిలవాలని అభ్యర్థించినట్టు సమాచారం. ఆయన అభ్యర్థనపై తీవ్రంగా స్పందించిన రాహుల్‌గాంధీ 'తెలంగాణలో ఏం జరుగుతున్నదో మీరు గమనిస్తున్నారా?' అని సూటిగా ప్రశ్నించినట్టు తెలిసింది. ఊహించని ప్రశ్నతో కంగుతిన్న ఏఐసీసీ కార్యదర్శి రాహుల్‌కు సర్దిచెప్పే ప్రయత్నం చేసినట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. 'తను ఎంతకాలం ఉన్నా మనవాడని ఓన్ చేసుకోలేం' అని చెప్తూ అయిష్టంగానే 'సరే పిలవండి' అని చెప్పినట్టు తెలిసింది.

### ఎవరి బలం ఎంత?

ఢిల్లీ నుంచి వస్తున్న సంకేతాలన్నీ మార్పు అనివార్యమేనని చెప్తున్న నేపథ్యంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు అప్రమత్తమై నట్టు సమాచారం. సీఎం పదవి దకించుకునేందుకు ఇప్పటినుంచే లాబీయింగ్ మొదలుపెట్టినట్టు తెలిసింది. ఇటీవల ఓ సీనియర్ కాంగ్రెస్ నేత ఏఐసీసీ నేతకు టచ్‌లోకి వెళ్లగా పార్టీకి అతీతంగా, మీకు వ్యక్తిగతంగా ఎంత మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని అడిగినట్టు హస్తం పార్టీలో చర్చ నడుస్తున్నది. సీఎం సీటు మీద కన్నేసిన నేతలు తమకు మద్దతు తెలిపే ఎమ్మెల్యేలపై దృష్టి పెట్టినట్టు సమాచారం. పార్టీతో సంబంధం లేకుండా ఇప్పుడున్న ముఖ్యనేతకు కేవలం 8 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉన్నదని, వీరిలో ఒక మంత్రి కూడా ఉంటారని పార్టీ నేతలు లెక్కలు కడుతున్నారు. సీఎం సీటు కోసం గతంలో పట్టుబట్టిన ఇద్దరు సీనియర్ నేతల్లో ఒకరు 20 పర్సెంట్ కమీషన్‌తో సెల్ఫ్ అవుట్ అయ్యారని, మరో సీనియర్ మంత్రికి కేవలం 4 నుంచి 5 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉన్నట్టు గాంధీ భవన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### నంబర్ 1 కోసం ఆ.. నంబర్ నేత ప్రయత్నాలు

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాల్లో గెలిచింది. కంటోన్మెంట్ ఉప ఎన్నికతో మరో సీటు పెరిగింది. వీరిలో మూడింట ఒకటిన్నర వంతుల మంది ఎమ్మెల్యేలు ఆ..నంబర్ మంత్రి వైపు మొగ్గు చూపుతున్నారని, వీరిలో ఇద్దరు మంత్రులు కూడా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. దక్షిణ తెలంగాణలోని మూడు జిల్లాల ఎమ్మెల్యేలు ఆయనకు అనుకూలంగా ఉన్నట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మొత్తానికి ఆయనకు 21 నుంచి 25 మంది మద్దతుదారు ఎమ్మెల్యేలతో పాటు ఆర్థిక బలం తోడున్న సదరు నంబర్ మంత్రి కూడా సీఎం సీటుపై గురిపెట్టినట్టు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. అయితే ఆయనకు అధిష్ఠానం వద్ద చెప్పుకోదగిన బలం లేకపోవడంతో పొరుగు రాష్ట్రానికి చెందిన మహిళా నేత ద్వారా పావులు కదుపుతున్నట్టు ప్రచారం జరుగుతున్నది. తనకు సీఎం పదవిని అప్పగిస్తే ఢిల్లీకి కావాల్సింది ఇవ్వడానికి సిద్ధమేనన్న ప్రతిపాదన పంపినట్టు గాంధీ భవన్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## అన్ని రంగాల్లో ఈడబ్ల్యూఎస్ అమలు చేయాలి

**ఓసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి**



నిజామాబాద్:

ఈ డబ్ల్యూ ఎస్ ను అన్ని రంగాల్లో అమలు చేయాలని ఓసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నిజామాబాద్ లో విలేకర్లతో మాట్లాడారు. అగ్రవర్ణాల పేదల బతుకులు మారేదెప్పుడు, ప్రభుత్వాలు మారిన మా అగ్రవర్ణ పేదల బతుకులు మరలే. పేరుకే గొప్పగా పిలవబడే జాతులు అగ్రవర్ణ ప్రజలు. మా పరిస్థితి రోజు రోజు కి అన్ని రకాలుగా దిగజారిపోతోంది అన్యాయం అయిపోతున్న బతుకులు మావి. ఈ రోజుల్లో మా అగ్రవర్ణాల ప్రజలకి అడుగడుగున అవమానాలు అన్యాయాలు తప్ప మాకు ఓరిగింది ఏమి లేదు. రిజర్వేషన్ లేక ఉద్యోగం ఉపాధి అవకాశాలు లేక మా యువతి యువకులు బతుకులు ఆగం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన %జుబొ% కూడా రాష్ట్ర లో పూర్తి స్థాయిలో అన్ని ప్రభుత్వ రంగ ఉద్యగాలలో రిజర్వేషన్ ను పాటించటం లేదు. కింది స్థాయిలో కూడా %జుబొ% సర్టిఫికెట్ ఇవ్వడం లో చాలా జాప్యం జరుగుతున్నది. అసలు రాష్ట్రంలో దేశంలో అగ్రవర్ణాలు ఉన్నట్టా లేనట్టా ఈ ప్రభుత్వాలు నిర్ణయం చేయాలి. ఉంటే మాకోసం ఇప్పటివరకు అగ్రవర్ణాల పేదల కోసం ఏం చేశాయో ఇక ముందు ఏం చేస్తారో చెప్పాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి సంఘం నాయకులు బ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ కొలవి అనిల్ కుమార్, అశోక్, కోవూరి జగన్, ఆర్ యుగంధర్, జోషి క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు.

## చలో హన్మకొండ ఉద్యమకారులకు పిలుపు

**ఉద్యమకారుడా చలో హనుమకొండ**

**ఉద్యమకారుల ఫోరం హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నకిర్త రాజు**

కమలాపూర్



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల వంగపల్లి గ్రామానికి చెందిన నకిర్త రాజు హుజరాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రేపు 11.8. 2025న ఉదయం 10 గంటలకు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ వేయి స్తంభాల గుడి నుండి ఏకశిలా పార్క్ జయశంకర్ విగ్రహం వరకు హనుమకొండలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ పాదయాత్రకు హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఉద్యమకారుడు హాజరు కాగలరని మీరు చేసినటువంటి పోరాటంలో భాగంగా ఉద్యమంలో పాల్గొనాలని విన్నవిస్తూ అందరూ రేపు హనుమకొండకు రాగలరని పిలుపునిచ్చారు

## ఘనంగా బోనాల పండుగ

జనగామ

జనగామ పట్టణంలో ఆదివారం బోనాల పండుగ కన్నుల పండుగ జరిగింది. బోనాల పండుగను పురస్కరించుకొని ప్రతి గడప నుంచి ప్రతి ఇంటి నుంచి బోనం తీసుకువచ్చిన మహిళలు అమ్మవారి దేవాలయంలో బోనం సమర్పించారు, జనగామ మధ్యలో ఉన్న బొడ్రాయి తల్లి దేవాలయంలో మొదలై పోచమ్మ తల్లి మహంకాళి దేవాలయం, అమ్మ బావి ఉప్పలమ్మ తల్లి దేవాలయం, భక్తిశ్రద్ధలతో అమ్మ వారికి బోనాలు సమర్పించారు. జనగామ ప్రజలందరినీ పిల్లాపాపను చల్లగా చూడు తల్లి అని వేడుకుంటూ బోనాలు అమ్మవారికి సమర్పించారు






## తలకొండపల్లి మండలం వెంకట్రావ్ పేట్ లో ఘనంగా మాజీ ఎంపీపీ అల్లుడు కృష్ణ జన్మదిన వేడుకలు

**ప్రతి యువత వారి వారి జన్మదినం సందర్భంగా నాలుగు మొక్కలు నాటాలి: కృష్ణ**

తలకొండపల్లి





తలకొండపల్లి మండల మాజి ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు అల్లుడు గుర్జిగల్ల కృష్ణ జన్మదిన వేడుకలు బామ్మర్ది డప్పు ప్రదీప్ ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. తన జన్మదినం సందర్భంగా గుర్జిగల్ల కృష్ణ మాట్లాడుతూ.. ప్రతి యువత చెడు అలవాట్లకి దూరంగా ఉండాలి, వారి వారి జన్మదినం సందర్భంగా నాలుగు మొక్కలు నాటాలి అని అన్నారు ప్రతి యువత పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతుగ కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలే రామస్వామి, కొప్పు విజేందర్, పోలే కిరణ్, మిన్నాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తరచూ తిన్నారంటే ఆ సమస్యలన్నీ పరార్..!



గుండె, ఎముకలు, కండరాలు, నరాల సమస్యలను దూరం చేయడంలో వంకాయ చాలా మంచిది. ఇందులో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది మొత్తం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి పనిచేస్తుంది. బిపిని నియంత్రించడమే కాకుండా, నరాలకు కూడా మంచిది. మీరు మీ బిపిని అదుపులో ఉంచుకోవాలనుకుంటే, ప్రతిరోజూ వంకాయ తినండి. వంకాయ ఆరోగ్యానికి చాలా మంచిది. విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంది. పలు రకాల ఆరోగ్య సమస్యలు రాకుండా చెక్ పెట్టొచ్చు. వంకాయలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది అనేక పోషకాలను అందిస్తుంది. ఇందులో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. కానీ దాని స్థాయి చాలా తక్కువగా ఉంటుంది. టైప్-2 డయాబెటిస్ రోగులకు వంకాయ ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది. దీనితో పాటు, వంకాయ తినడం ఒత్తిడి, గ్లూకోజ్, బిపిని నియంత్రించడంలో సహాయపడుతుంది. వంకాయ తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వంకాయ తినటం వల్ల గుండె సమస్యలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గిస్తుంది. గుండె జబ్బులకు ప్రధాన కారణమయ్యేవాటి నుంచి కాపాడుతుంది. వంకాయలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. వంకాయ తీసుకోవటం వల్ల గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తుంది. రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగదు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆహారంలో వంకాయను చేర్చుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు. వంకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఉండే ఫ్రీరాడికల్స్ ను నశింపజేసి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా కాపాడడంలో సహాయపడతాయి. వంకాయలోని ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బీ3, బీ6, బీటా కేరోటిన్, యాంటీఆక్సిడెంట్లు తదితర పోషకాలు గుండెపోటు ముప్పును తగ్గిస్తాయి. రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. వంకాయ తినడం బరువు తగ్గడానికి చాలా మంచిది. ఇది కొవ్వు బర్నింగ్ రేటును మరింత పెంచుతుంది. కళ్ళను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు, వంకాయ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది చర్మాన్ని లోపలి నుండి మెరుస్తూ, ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె, ఎముకలు, కండరాలు, నరాల సమస్యలను దూరం చేయడంలో వంకాయ చాలా మంచిది. ఇందులో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది మొత్తం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి పనిచేస్తుంది. బిపిని నియంత్రించడమే కాకుండా, నరాలకు కూడా మంచిది. మీరు మీ బిపిని అదుపులో ఉంచుకోవాలనుకుంటే, ప్రతిరోజూ వంకాయ తినండి.

# ప్రతి రోజు స్నానం చేస్తున్నారా..?



చాలా మంది పరిశుభ్రత కోసం ప్రతిరోజూ స్నానం చేస్తారు. మంచి ఆరోగ్యానికి ఇది అవసరం చెబుతారు. కానీ చర్మ నిపుణులు ఇది అవసరం లేదని అంటున్నారు. అతిగా స్నానం చేయడం వల్ల చర్మం యొక్క సహజ రక్షణ దెబ్బతింటుంది. కాబట్టి మీరు మీ చర్మ రకం, జీవనశైలి, వాతావరణాన్ని బట్టి స్నానం చేయాలి. ప్రతిరోజూ స్నానం చేయడం ముఖ్యమని తెలిసిందే. పరిశుభ్రత, తాజాదనం, ఆరోగ్యం కోసం రోజూ స్నానం చేస్తారు. వైద్యులు కూడా డైలీ స్నానం చేయాలని చెబుతారు. కానీ ఇటీవలి కాలంలో చర్మ నిపుణుల అభిప్రాయం మారినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ప్రతి రోజు స్నానం చేయడం అందరికీ అవసరం లేదని, కానీ అది చర్మ రకం, జీవనశైలి, మరియు వాతావరణంపై ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. ప్రతిరోజూ స్నానం చేయడం ఇకపై కంపల్సరీ కాదు. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మనం తెలివైన స్నాన పద్ధతిని అవలంబించాలని నిపుణులు అంటున్నారు. ఇది మీ దినచర్య, చర్మ రకం, వాతావరణంపై ఆధారపడి ఉంటుంది. అధికంగా స్నానం చేయడం వల్ల చర్మం యొక్క సహజ రక్షణ దెబ్బతింటుంది. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంతో సహా అనేక వైద్య సంస్థలు వారానికి 2 నుండి 3 సార్లు స్నానం చేయడం సరిపోతుందని, ముఖ్యంగా ఎక్కువ శారీరక శ్రమ చేయని లేదా చల్లని ప్రాంతాల్లో నివసించే వారికి ఇది వర్తిస్తుందని చెప్పాయి. అధిక స్నానం చేయడం వల్ల శరీర మైక్రోబయోమ్ సమతుల్యత దెబ్బతింటుందని అనేక అధ్యయనాలు కనుగొన్నాయి. ఇవి మన చర్మ ఆరోగ్యాన్ని కాపాడే సూక్ష్మజీవులు. ప్రతిరోజూ స్నానం చేయడం వల్ల ఈ పొర మన చర్మాన్ని బ్యాక్టీరియా, దుమ్ము, కాలుష్యం నుండి రక్షిస్తుంది. తరచుగా స్నానం చేయడం వల్ల ఈ పొర తగ్గడం ప్రారంభమవుతుంది. ఇది పొడిబారడం, దురద, అలెర్జీలు వంటి సమస్యలకు దారితీస్తుంది. సున్నితమైన లేదా పొడి చర్మం ఉన్నవారు ప్రతిరోజూ సబ్బు లేదా కఠినమైన క్లెన్సర్‌లను వాడకుండా ఉండాలి. మీరు వేడి, తేమతో కూడిన వాతావరణంలో నివసిస్తుంటే, వ్యాయామం చేస్తే, చాలా చెమట పడుతుంటే ప్రతిరోజూ స్నానం చేయాలి. అదనంగా ఇన్ఫెక్షన్లు లేదా చర్మ చికాకును నివారించాలనుకుంటే క్రమం తప్పకుండా స్నానం చేయడం అవసరం. కానీ దీని అర్థం మీరు ప్రతిసారీ సబ్బు లేదా బాడీ వాష్ ఉపయోగించాలని కాదు. కేవలం నీటితోనే చేయవచ్చు. ఈ రోజుల్లో, "క్లీన్ కానీ స్మార్ట్" విధానం మరింత ప్రాచుర్యం పొందుతోంది. దీనిలో ప్రజలు ప్రతిరోజూ అండర్ ఆర్మ్స్, ప్రైవేట్ పార్ట్స్, ముఖం వంటి అవసరమైన భాగాలను మాత్రమే క్లీన్ చేసుకుంటారు. మొత్తం శరీరంపై తక్కువ సబ్బును ఉపయోగిస్తున్నారు. ఇది చర్మాన్ని దద్దుర్లు, పొడిబారకుండా కాపాడుతుంది.

# రోజూ రాత్రి నిద్రకు ముందు గ్రేప్స్ జ్యూస్ తాగితే ఆ సమస్యలకు చెక్..



ద్రాక్షపండ్లలో ఎ, సి, బి-6 వంటి విటమిన్లు పుష్కలంగా నిండి ఉంటాయి. క్యాల్షియం, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు సమృద్ధిగా లభిస్తాయి. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాల కారణంగా గ్రేప్స్ మన శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సీజనల్ వ్యాధుల ప్రమాదాన్ని దూరం చేస్తాయి. గ్రేప్స్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు వయసు పైబడిన కొద్దీ శరీరంపై ముడతలు రాకుండా నివారిస్తాయి. ద్రాక్ష పండ్లలో పోషక విలువలు, విటమిన్ లు పుష్కలంగా ఉంటాయి. రోజు ఉదయం పరగడుపున గ్రేప్స్ తినాలని నిపుణులు చెబుతుంటారు. ముఖ్యంగా కొత్తగా పెళ్లిఅయిన జంటలకు గ్రేప్స్ పళ్లను ఒక వరంగా చెప్తారు. గ్రేప్స్ లేదా జ్యూస్ లను రాత్రి పూట తీసుకుంటే ఒత్తిడి దూరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో ఈ జ్యూస్ ప్రభావం వల్ల ఆందోళన, యాంగ్జైటీ వంటివి దూరమవుతాయని చెబుతున్నారు. అంతేకాకుండా శరీరంలో రక్త ప్రసరణ ఎఫెక్టివ్ జరుగుతుంది. గ్రేప్స్ జ్యూస్ తీసుకోవటం వల్ల శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా రక్తనాళాల్లో రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దీనివల్ల గుండెకు సంబంధిత వ్యాధులు దరిచేరకుండా చేస్తుంది. రోజుకో గ్లాస్ గ్రేప్ జ్యూస్ తీసుకోవటం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిని అదుపులో ఉంచుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్రేప్ జ్యూస్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఎలాంటి క్యాన్సర్ కణుతులు

# అరిటాకులో భోజనంతో ప్రతిరోజూ పండగే..!



కాబట్టి, అరటి ఆకులో భోజనంతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. అరిటాకులు ఈకో ఫ్రెండ్లీ.. ఇవి బయోడ్రీగేడెబుల్. ప్లాస్టిక్?కి మంచి ప్రత్యామ్నాయం. ముఖ్యంగా అరిటాకులో భోజనం చేయటం వల్ల పండుగ, వేడుక జరుగుతోందనే అనుభవం కలుగుతుంది. అరటి ఆకులో భోజనంతో మనసుకు ఆహ్లాదకరంగా ఉంటుంది. అరిటాకులో భోజనంతో వంటల రుచి పెరుగుతుందంటారు. అరిటాకుకు సహజంగా మంచి సువాసన ఉంటుంది. దీనిలో వేడి వేడి ఆహారాన్ని పెట్టే సరికి అది ఆహారానికీ మరింత రుచిని పెంచుతుంది. పైగా దీని నుంచి ఎలాంటి రసాయనిక పదార్థాలూ విడుదల కావు. కాబట్టి, అరటి ఆకులో భోజనంతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. అరిటాకులు ఈకో ఫ్రెండ్లీ.. ఇవి బయోడ్రీగేడెబుల్. ప్లాస్టిక్‌కి మంచి ప్రత్యామ్నాయం. ముఖ్యంగా అరిటాకులో భోజనం చేయటం వల్ల పండుగ, వేడుక జరుగుతోందనే అనుభవం కలుగుతుంది. అరటి ఆకులో భోజనంతో మనసుకు ఆహ్లాదకరంగా ఉంటుంది. అరిటాకులో సహజంగానే యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల అరటి ఆకులో పెట్టిన ఆహారంలో ఏమైనా సూక్ష్మజీవులు ఉన్నట్లయితే అవి సహజంగా తొలగిపోతాయి. అందువల్ల ఆహార సంబంధంగా వచ్చే అనేక వ్యాధులు మనకు రాకుండా ఉంటాయి. అరిటాకుల్లో పాలీఫినాళ్లు, విటమిన్ ఏ, విటమిన్ సీ తదితర పోషకాలు ఉంటాయి. అరటి ఆకులో తిన్నప్పుడు ఇవన్నీ ఆహారంలోకి బదిలీ అవుతాయి. దీని వల్ల ఆహారంలో పోషకాలు మరింత పెరుగుతాయి. అరటి ఆకులు ప్లాస్టిక్ లేదా థర్మాకోల్ ప్లేట్‌లతో పోలిస్తే విషపూరితం కాదు, కాబట్టి హానికరమైన రసాయనాలు ఆహారంలో చేరవు. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అరటి ఆకులపై ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై సానుకూల ప్రభావం ఉంటుంది. అరటి ఆకులలో ఉండే పాలీఫెనాల్స్ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతాయి. ఇవి మంచి జీర్ణక్రియ, పోషకాలను గ్రహించడంలో సహాయపడతాయి.

# రాత్రుళ్లు నిద్రపట్టక నరకం చూస్తున్నారా..?



రాత్రంతా నిద్రలేకపోవడంతో ఉదయాన్నే ఏ పనిపైనా ఆసక్తి ఉండదు. రాత్రి సరైన నిద్రలేకపోవడంతో పగలు కునికిపాట్లు పడాల్సి వస్తుంది. దీంతో ఉద్యోగంలో సమస్యలు తప్పవు. ఇలా నిద్రలేమికి చాలా కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అందులో ఎలక్ట్రానిక్ వస్తువులు ముఖ్య కారణంగా చెబుతున్నారు. ఇలా నిద్ర సమస్యలు ఎదుర్కొనేవారికి చక్కటి పరిష్కారం ఉంది. నేటి బిజీ బిజీ జీవితంలో చాలామంది అధిక ఒత్తిడికి గురవుతున్నారు. దీంతో తీవ్రమైన నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. అర్ధరాత్రి 12 దాటినా నిద్ర పట్టక అవస్థలు పడుతున్నవారు చాలా మంది ఉన్నారు. ఇలాంటి వారిలో నిద్రలేమి కారణంగా అనేక తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. రాత్రంతా నిద్రలేకపోవడంతో ఉదయాన్నే ఏ పనిపైనా ఆసక్తి ఉండదు. రాత్రి సరైన నిద్రలేకపోవడంతో పగలు కునికిపాట్లు పడాల్సి వస్తుంది. దీంతో ఉద్యోగంలో సమస్యలు తప్పవు. ఇలా నిద్రలేమికి చాలా కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అందులో ఎలక్ట్రానిక్ వస్తువులు ముఖ్య కారణంగా చెబుతున్నారు. ఇలా నిద్ర సమస్యలు ఎదుర్కొనేవారికి చక్కటి పరిష్కారం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నవారు ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు కొన్ని ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని అంటున్నారు. అందులో గ్రేప్స్ అతి ముఖ్యమైనవి. రోజూ రాత్రిపూట గ్రేప్ జ్యూస్, లేదంటే, పండ్ల రూపంలో తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. ఎందుకంటే గ్రేప్స్‌లో నిద్రకు సహకరించే మెలటోనిన్ అనే హార్మోన్ పుష్కలంగా ఉంటుంది. కనుక పడుకోవడానికి అరగంట ముందు ద్రాక్షను తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు అంటున్నారు నిపుణులు. ఫలితంగా ప్రశాంతమైన నిద్రకు దారితీస్తుంది. అలాగే రాత్రిపూట గోరు వెచ్చని పాలు తాగితే కూడా చక్కటి నిద్రపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా పాలకూరను కూడా రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్యకు పరిష్కారం లభిస్తుందని అంటున్నారు. చెర్రీ పండ్లకు కూడా మంచి నిద్రకు ఉపకరిస్తాయి. వీటితో పాటుగా ప్రతిరోజు రాత్రి ఏడు గంటలలోపు భోజనం చేయటం, నిద్రకు ముందు 10 నిమిషాల పాటు వాకింగ్ చేయటం వంటివి అలవాటు చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

బిజినెస్

## నేపాల్‌లో రెండు మహీంద్రా కార్లు లాంచ్



భారతదేశంలో అమ్ముడవుతున్న మహీంద్రా బీఈ 6, ఎక్స్‌ఈవీ 9ఈ ఎలక్ట్రిక్ కారు నేపాల్‌లో లాంచ్ అయ్యాయి. %హీూ×హీూ% నేపాల్ మొబిలిటీ ఎక్స్‌పోలో కనిపించిన 6 ధర %చీ=% 57 లక్షలు (రూ. 35.66 లక్షలు), %శజుఎ 9వ% ధర దాదాపు %చీ=% 69 లక్షలు (రూ. 41 లక్షలు). సరికొత్త డిజైన్ కలిగిన మహీంద్రా కొత్త ఎలక్ట్రిక్ కార్లు.. లెవల్ 2ం అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్, పెట్ మోడ్‌తో డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, పవర్డ్ డ్రైవర్ సీటు, ఫ్రంట్ సీట్ వెంటిలేషన్, రికార్డర్ ఫంక్షన్‌తో 360-డిగ్రీ కెమెరా, డాల్బీ అట్మోస్‌తో 16-స్పీకర్ హర్మాన్ కార్డాన్ సౌండ్ సిస్టమ్, ఆగ్మెంటెడ్ రియాలిటీ హెడ్-అప్ డిస్ప్లే వంటి ఫీచర్స్ పొందుతాయి.

## పెరుగుతున్న బంగారం ధరలు: ప్రధాన కారణాలు



బంగారం ధరలు గత కొంత కాలంగా పెరుగుతూనే ఉన్నాయి. ఈ మధ్య కాలంలో గోల్డ్ రేటు మరింత పెరిగి పసిడి ప్రియులను అవాక్కయ్యాలా చేసింది. ఈ స్థాయిలో కనకం ధరలు పెరగడానికి కారణం ఏమిటనే వివరాలు ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరింత పెంచిన సుంకాలు చాలామంది పెట్టుబడిదారుల్లో భయాన్ని రేకెత్తించింది. స్టాక్ మార్కెట్లు కుప్ప కూలుతుంటే.. బంగారం రేటు మాత్రం ఆకాశాన్నంటుతోంది. దీనికి ప్రధాన కారణం పెట్టుబడిదారులు.. గోల్డ్ మీద ఎక్కువగా ఇన్వెస్ట్ చేయడమే అని నిపుణులు భావిస్తున్నారు. 2025 ఆగస్టు 01న గరిష్టంగా రూ. 210 తగ్గి రూ.99,820 (10 గ్రా 24 క్యారెట్స్) వద్ద నిలిచిన గోల్డ్ రేటు.. ఆ తరువాత ఆగస్టు 08 నాటికి రూ. 1,03,310 కు చేరింది. దీన్నిబట్టి చూస్తే పసిడి ధర ఈ మధ్య కాలంలోనే రూ. 3490 పెరిగింది. ఇది బంగారం ధరలు ఏ స్థాయిలో పెరుగుతున్నాయి తెలుపడానికి నిదర్శనం. బంగారు కడ్డీలపై అమెరికా సుంకాలు, బలహీనమైన అమెరికా డాలర్, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు తగ్గింపుపై మార్కెట్ అంచనాలు, ఆర్థిక అనిశ్చితి మధ్య పెరుగుతున్న ప్రపంచ డిమాండ్ వంటివన్నీ గోల్డ్ రేటు పెరగడానికి కారణమవుతున్నాయి.

# ‘ట్రంప్’ టారిఫ్ ప్రభావం పరిమితమే

**పరిశీలనలో రెండు అనుబంధ కంపెనీల ఐపీఓలు**

**ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి**



ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ శాఖల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ బ్యాంక్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ సత్యబ్రత మొహపాత్ర, ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం ఎస్.రాధాకృష్ణన్, డిప్యూటీ ఎండీ రాజీవ్ కుమార్, ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝా, ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ సీజీఎం రాజేష్ కుమార్ పటేల్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మనదేశంపై విధించిన సుంకాల ప్రభావం పరిమితంగానే ఉంటుందని ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అభిప్రాయపడ్డారు. మనదేశం నుంచి ఎగుమతులు ఏదో ఒక దేశానికో లేక ఒకట్రెండు ఉత్పత్తులకో పరిమితం కాకుండా ఎన్నో దేశాలకు మరెన్నో ఉత్పత్తులు వెళ్తున్నాయని ఆయన వివరించారు. యూఎస్‌కు మనదేశం నుంచి అధికంగా ఎగుమతి అయ్యే మందులు, ఆభరణాలు, ఆక్వా ఉత్పత్తులు, మరికొన్ని ఇతర వస్తువులపై టారిఫ్ ప్రభావం ఉంటుందన్నారు. ఫార్మాపై టారిఫ్‌లను ప్రస్తుతానికి మినహాయించిన విషయాన్ని గుర్తుచేశారు. మొత్తం మీద చూస్తే అంతగా ప్రభావం ఉండదనిపిస్తోందని, కానీ వేచి చూడాల్సి ఉందని తెలిపారు. అమెరికా విధిస్తున్న సుంకాల వల్ల ఇబ్బంది పడే పరిశ్రమలకు అండగా నిలవాలనే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి ఉన్నట్లు, ఇందులో బ్యాంకులు కూడా భాగస్వాములు అవుతాయన్నారు.

**ఐపీఓలపై తుది నిర్ణయానికి రాలేదు**

ఎస్‌బీఐ గ్రూపులోని రెండు అనుబంధ కంపెనీలను పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కు తీసుకువెళ్లే విషయమై ఆలోచిస్తున్నట్లు, ఇంకా తుది నిర్ణయానికి రాలేదని శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఎస్‌బీఐకున్న 19 బ్యాంకింగేతర అనుబంధ కంపెనీలపై రూ.6,500 కోట్లు పెట్టుబడి పెడితే, ఇప్పుడు ఆ పెట్టుబడుల విలువ రూ.4 లక్షల కోట్లు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. విలువ పెరగడమే కాకుండా ఈ సంస్థలు అత్యున్నతమైన సేవలు అందిస్తున్నాయని తెలిపారు. అనుబంధ కంపెనీలు అన్నీ ఆయా రంగాల్లో టాప్-3 స్థానంలో ఉండాలని ఆశిస్తున్నామన్నారు.

**తెలుగు రాష్ట్రాల్లో 30 ఆరోగ్య బీమా శాఖలు**

ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ తెలుగు రాష్ట్రాల్లో ఒకేసారి 30 ఆరోగ్య బీమా శాఖలను ఏర్పాటు చేసింది. ఈ పూర్తి స్థాయి ‘డిజిటల్’ శాఖలను శ్రీనివాసులు శెట్టి శనివారం హైదరాబాద్ నుంచి ఆన్‌లైన్లో ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని భువనగిరి, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మిర్యాలగూడ, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వనపర్తి, జహీరాబాద్‌లలో ఈ శాఖలు ఏర్పాటయ్యాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి, అనంతపురం, భీమవరం, ఏలూరు, జంగారెడ్డిగూడెం, కడప, కాకినాడ, నెల్లూరు, ఒంగోలు, పాలకొల్లు, రాజాం, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, తెనాలి, విజయనగరంలలో కొత్త శాఖలను నెలకొల్పారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ ఛైర్మన్ మాట్లాడుతూ, కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాకుండా, ద్వితీయ శ్రేణి నగరాలు, చిన్న పట్టణాల్లోని ప్రజలకు సైతం ఆరోగ్య బీమా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. సరైన పాలసీలను మాత్రమే విక్రయించాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నట్లు, వినియోగదార్లకు ప్రయోజనం లేని పాలసీలను విక్రయించడం లేదని (మిస్‌సెల్లింగ్) ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా అత్యధిక సంఖ్యలో ఆస్పత్రులతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో 2,185 ఆస్పత్రులు, దేశవ్యాప్తంగా 17,000 ఆస్పత్రులతో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌కు టై-అప్‌లు ఉన్నట్లు వెల్లడించారు. క్లెయిముల పరిష్కారంలో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ అగ్రగామిగా ఉన్నట్లు తెలిపారు. వినియోగదార్లకు అనువైన పాలసీలను ఆవిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు, త్వరలో తమకు ఎటువంటి ‘కవర్’ కావాలో ఎంచుకునేందుకు అవకాశం ఉన్న ఆరోగ్య బీమా పాలసీని తీసుకురానున్నట్లు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝా వివరించారు.

## జీతం వచ్చిన ఐదు నిమిషాలకే ఉద్యోగి రాజీనామా: హెచ్‌ఆర్ ఏమన్నారంటే?




ఉద్యోగం దొరక్క కొంతమంది బాధపడుతుంటే.. ఉన్న ఉద్యోగంలో ఇమడలేక కొందరు రాజీనామాలు చేస్తున్నారు. ఉద్యోగంలో చేరిన కేవలం ఒక నెల తరువాత ఒక ఉద్యోగి రాజీనామా చేసిన సంఘటన సోషక్ నీడియాలో వైరల్ అవుతోంది. హ్యూమన్ రిసోర్స్ ప్రొఫెషనల్ ప్రియవర్షిణి చేసిన లింక్డ్‌ఇన్ పోస్టులో.. ఉద్యోగంలో చేరిన ఒక నెల తర్వాత రాజీనామా చేసిన ఉద్యోగి గురించి వెల్లడించింది. ఉదయం 10:00 గంటలకు జీతం అందుకున్న ఉద్యోగి.. తన రాజీనామాను ఉదయం 10:05 గంటలకు ఈమెయిల్ ద్వారా పంపినట్లు వెల్లడించింది. ఇటువంటి చర్య మంచిదేనా?, ఇది న్యాయంగా ఉందా? అంటూ హెచ్‌ఆర్ ప్రశ్నించారు. నువ్వు ఇక్కడే ఉండాలి అనుకోకపోతే.. ఉద్యోగంలో ఎందుకు చేరాలి?, ప్రాసెస్ ప్రక్రియలను ఎందుకు పూర్తి చేయాలి?, ట్రైనింగ్ సమయంలో ఎందుకు మౌనంగా ఉండాలి? అని కూడా హెచ్‌ఆర్ ప్రశ్నించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.జీతం వచ్చిన వెంటనే.. రాజీనామా చేయడం వెనుక ఉన్న ఉద్దేశ్యం.. జవాబుదారీతనం లేకపోవడం అని కొందరు చెబుతున్నారు. ఆకస్మికంగా ఉద్యోగానికి రాజీనామా చేయడం ఏ మాత్రం సమంజసం కాదని ఇంకొందరు చెబుతుంటే.. ఉద్యోగం నచ్చలేదేమో అని మరికొందరు సమర్థిస్తున్నారు.

## ఐసీఐసీఐ పొదుపు ఖాతాలో కనీస నిల్వ రూ.50,000

ICICI Bank

దిల్లీ: పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. పొదుపు ఖాతా(సేవింగ్స్ ఎకౌంట్)ల్లో కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచేసింది. ఈ నిబంధన 2025 ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే వర్తించనుంది. ఇప్పటికే ఉన్న ఖాతాదార్లకు వర్తించదు. మారిన నిబంధనల ప్రకారం.. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10,000గా ఉండేది. ఇప్పుడు ఏకంగా 5 రెట్లు పెంచేసింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10,000కు సవరించింది. ఖాతాదార్లు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని, కనీస నిల్వ లేనిపక్షంలో ఛార్జీలు (కనీస నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటుందో దానిపై 6 శాతం లేదా రూ.500 ఏది తక్కువైతే అది) చెల్లించాల్సి ఉంటుందని ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది. వేతన ఖాతాదార్లు/పీఎం జన్‌ధన్ ఖాతాదార్లు, ప్రాథమిక సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాదార్లు జీరో బ్యాలెన్స్ అకౌంట్లను నిర్వహించుకోవచ్చని తెలిపింది.

# టీ20లో అత్యధిక సిక్సర్లు.. వార్నర్ 16 ఏళ్ల రికార్డు బ్రేక్.!

స్పోర్ట్స్

పొట్టి క్రికెట్‌లో సంచలనంగా మారిన టిమ్ డేవిడ్ మరో రికార్డు బ్రేక్ చేశాడు. ఆస్ట్రేలియా తరఫున పొట్టి ఫార్మాట్‌లో వేగవంతమైన సెంచరీతో రికార్డు నెలకొల్పిన ఈ చిచ్చరపిడుగు ఈసారి డేవిడ్ వార్నర్ ను అధిగమించాడు. 16 ఏళ్లుగా డేవిడ్ భాయ్ పేరిట ఉన్న అత్యధిక సిక్సర్ల రికార్డును బద్ధలు కొట్టాడు డేవిడ్. ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో ఈ యంగ్‌స్టర్ ఈ మైలురాయికి చేరువయ్యాడు. మూడు టీ20ల సీరీస్ ఆరంభ పోరులో టిమ్ డేవిడ్ తన ఉగ్రరూపం చూపించాడు. డార్విన్‌లోని మర్రార క్రికెట్ మైదానంలో కష్టాల్లో పడిన జట్టును ఆదుకోవడమే కాదు రికార్డు బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. 7.4 ఓవర్లకే ఆరు వికెట్లు పడిన వేళ సఫారీ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ 52 బంతుల్లోనే 83 రన్స్ బాదాడు డేవిడ్. తన విధ్వంసక బ్యాటింగ్‌తో స్కోర్ బోర్డును ఉరికించిన ఈ యంగ్‌స్టర్ ఏకంగా ఎనిమిది సిక్సర్లు కొట్టాడు. దాంతో, ఆసీస్ పోరాడగలిగే స్కోర్ చేయగా.. ప్రొటిస్ జట్టుపై 2009లో ఆరు సిక్సర్లతో వార్నర్ నెలకొల్పిన రికార్డు కనుమరుగైంది. డేవిడ్ హస్సీ, మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్‌లు సైతం ఆరేసి సిక్సర్లతో వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. హసీ 2009లో మెల్‌బోర్న్ మైదానంలో .. 2023లో దర్బన్‌లో జరిగిన టీ20లో మార్ష్ ఈ ఘనత సాధించగా.. రెండు రోజుల్లోనే హెడ్ ఆరు సిక్సర్లతో 91 రన్స్‌తో రికార్డు సమం చేశాడు.

**37 బంతుల్లోనే..**

ఐపీఎల్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన టిమ్ డేవిడ్ జూలై 26న టీ20ల్లో తొలి శతకంతో గర్జించాడు. వెస్టిండీస్ (%ఔవర్ ×అ౦ఱవం%) బౌలర్లను ఊచకోత కోసిన ఈ చిచ్చరపిడుగు ఆసీస్ తరఫున వేగవంతమైన సెంచరీ బాదేశాడు. మూడో టీ20లో కరీబియన్లు నిర్దేశించిన భారీ ఛేదనలో డేవిడ్ కేవలం




37 బంతుల్లోనే ఈ మూడంకెల స్కోర్‌కు చేరుకున్నాడు. డేవిడ్ విధ్వంసంతో 2023లో స్కాట్లాండ్ (%ూఎశ్రీఖఅం%)పై 43 బంతుల్లో జోష్ ఇంగ్లిస్ నెలకొల్పిన వేగవంతమైన శతకం రికార్డు బద్ధలైంది.

## టీ20లో అత్యధిక సిక్సర్లు.. వార్నర్ 16 ఏళ్ల రికార్డు బ్రేక్.!







పొట్టి క్రికెట్‌లో సంచలనంగా మారిన టిమ్ డేవిడ్ మరో రికార్డు బ్రేక్ చేశాడు. ఆస్ట్రేలియా తరఫున పొట్టి ఫార్మాట్‌లో వేగవంతమైన సెంచరీతో రికార్డు నెలకొల్పిన ఈ చిచ్చరపిడుగు ఈసారి డేవిడ్ వార్నర్‌ను అధిగమించాడు. 16 ఏళ్లుగా డేవిడ్ భాయ్ పేరిట ఉన్న అత్యధిక సిక్సర్ల రికార్డును బద్ధలు కొట్టాడు డేవిడ్. ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో ఈ యంగ్‌స్టర్ ఈ మైలురాయికి చేరువయ్యాడు. మూడు టీ20ల సీరీస్ ఆరంభ పోరులో టిమ్ డేవిడ్ తన ఉగ్రరూపం చూపించాడు. డార్విన్‌లోని మర్రార క్రికెట్ మైదానంలో కష్టాల్లో పడిన జట్టును ఆదుకోవడమే కాదు రికార్డు బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. 7.4 ఓవర్లకే ఆరు వికెట్లు పడిన వేళ సఫారీ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ 52 బంతుల్లోనే 83 రన్స్ బాదాడు డేవిడ్. తన విధ్వంసక బ్యాటింగ్‌తో స్కోర్ బోర్డును ఉరికించిన ఈ యంగ్‌స్టర్ ఏకంగా ఎనిమిది సిక్సర్లు కొట్టాడు. దాంతో, ఆసీస్ పోరాడగలిగే స్కోర్ చేయగా.. ప్రొటిస్ జట్టుపై 2009లో ఆరు సిక్సర్లతో వార్నర్ నెలకొల్పిన రికార్డు కనుమరుగైంది. డేవిడ్ హస్సీ, మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్‌లు సైతం ఆరేసి సిక్సర్లతో వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. హసీ 2009లో మెల్‌బోర్న్ మైదానంలో .. 2023లో దర్బన్‌లో జరిగిన టీ20లో మార్ష్ ఈ ఘనత సాధించగా.. రెండు రోజుల్లోనే హెడ్ ఆరు సిక్సర్లతో 91 రన్స్‌తో రికార్డు సమం చేశాడు.

37 బంతుల్లోనే..

ఐపీఎల్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన టిమ్ డేవిడ్ జూలై 26న టీ20ల్లో తొలి శతకంతో గర్జించాడు. వెస్టిండీస్ బౌలర్లను ఊచకోత కోసిన ఈ చిచ్చరపిడుగు ఆసీస్ తరఫున వేగవంతమైన సెంచరీ బాదేశాడు. మూడో టీ20లో కరీబియన్లు నిర్దేశించిన భారీ ఛేదనలో డేవిడ్ కేవలం 37 బంతుల్లోనే ఈ మూడంకెల స్కోర్‌కు చేరుకున్నాడు. డేవిడ్ విధ్వంసంతో 2023లో స్కాట్లాండ్ పై 43 బంతుల్లో జోష్ ఇంగ్లిస్ నెలకొల్పిన వేగవంతమైన శతకం రికార్డు బద్ధలైంది.

## ఐదు రోజుల్లో డైమండ్ లీగ్.. నీరజ్, నదీమ్ పోరు లేనట్టేనా..!




పారిస్ ఒలింపిక్స్ తర్వాత భారత బడిసె వీరుడు నీరజ్ చోప్రా అర్షద్ నదీమ్ ఎదురుపడింది లేదు. త్వరలోనే సెలేసియా డైమండ్ లీగ్ లో దాయాది అథ్లెట్లు ‘నువ్వానేనా’ అన్నట్టు జావెలిన్‌ను విసురుతారని అభిమానులు అనుకున్నారు. కానీ, నిర్వాహకులు ప్రకటించిన తొలి జాబితాలో ఇద్దరి పేర్లు లేకపోవడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. ఆగస్టు 16 న సెలిసియా డైమండ్ లీగ్ మొదలవ్వనుంది. టోర్నీకి మరో ఐదు రోజులే ఉండడంతో ఆదివారం నిర్వాహకులు అథ్లెట్ల జాబితాను వెల్లడించారు. అందులో నీరజ్, అర్షద్‌ల పేర్లు మాత్రం లేవు. జులియన్ వెబర్, జులియస్ ఎగో, అండర్సన్ పీటర్స్ వంటి స్టార్లు బరిలో ఉన్నట్టు ఆర్గనైజర్స్ తెలిపారు. అయితే.. జూలైలోనే ఈ లీగ్ షెడ్యూల్ వచ్చింది. దాంతో.. యూరప్‌లో జరుగబోయే ఈ టోర్నీలో నీరజ్, నదీమ్‌ల మధ్య హోరాహోరీ బడిసె ఫైట్ ఉంటుందని భావించారంతా. కానీ, అధికారిక జాబితాలో చోప్రా పేరు లేకపోవడంతో అతడు ఈ టోర్నీలో ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. పాక్ అథ్లెట్ నదీమ్ ఈమధ్యే లండన్‌లో కాలిపిక్క కండరాలకు సర్జరీ చేయించుకున్నాడు. ప్రస్తుతం కోలుకుంటున్న అతడు ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ మీద దృష్టిసారించాడని అతడి కోచ్ సల్మాన్ భట్ వెల్లడించాడు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల కారణంగా ‘నీరజ్ చోప్రా క్లాసిక్’ (%చీజ జశ్రీఖంఅఎ%)లో నదీమ్ పోటీపడలేదు. ఆ తర్వాత 90 మీటర్ల మార్క్ అందుకొని చోప్రా విజేతగా నిలిచిన జరిగిన ‘దోహ డైమండ్ లీగ్’లోనూ నదీమ్ పాల్గొనలేదు. తలపడేది వీళ్లే.. జులియన్ వెబర్ (జర్మనీ), జులియస్ ఎగో(కెన్యా), రొడ్రిక్ జెన్కీ డీన్ (జపాన్), అండ్రియాన్ మర్దారే(మాల్డోవా), సిప్రియన్ రిజ్‌గోల్డ్ (పోలాండ్), అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా), కెశోర్న్ వాల్‌కాట్(ట్రినిడాడ్ టొబాగో).

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com




# పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ రెడీనా? క్లాప్ బోర్డుతో ఉస్తాద్ భగత్ సింగ్ మేకర్స్ స్టన్నింగ్ వార్త

పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ షూటింగ్స్‌పై ఫోకస్ పెట్టాడని తెలిసిందే. ప్రస్తుతం హరిహరవీరమల్లు పార్టు 2, ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ ఈ స్టార్ యాక్టర్ లైన్‌లో ఉన్నాయి. వీటిలో మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్టు ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. అయితే కార్మిక సంఘాల వేతనాల పెంపు డిమాండ్స్‌తో షూటింగ్స్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమాల అప్‌డేట్స్ విషయంలో నిరాశలో ఉన్న మూవీ లవర్స్, అభిమానులకు అదిరిపోయే న్యూస్ షేర్ చేశారు మేకర్స్. బిగ్ స్క్రీన్స్‌పై అందరి ప్రశంసలు, చప్పట్లు అందుకోవడానికి క్లాప్ బోర్డు షాట్స్‌ను తొలగిస్తున్నాం. ఉస్తాద్ భగత్ సింగ్ ఎడిటింగ్ జెట్ స్పీడులో కొనసాగుతోంది. హరీష్ శంకర్ మీ అందరికి విజువల్ ఫీస్ట్‌లా అనిపించేలా పవర్ స్టార్‌ను నయా అవతార్‌లో చూపించబోతున్నాడు.. అంటూ క్లాప్ బోర్డు స్క్రీన్ షాట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఇప్పుడీ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నాకీలక పాత్రలో నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ స్టైల్ ఆఫ్ మ్యానరిజంతో సాగుతున్న డైలాగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి.



# ఏలుమలై నుంచి ఎమోషనల్ టచ్‌తో మంగ్లీ కాపాడు దేవా సాంగ్

హీరోయిన్ రక్షిత సోదరుడు రాన్నా హీరోగా డెబ్యూ ఇస్తోన్న చిత్రం ఏలుమలై ప్రియాంక ఆచార్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. పునీత్ రంగస్వామి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ నుంచి ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఈ మూవీ నుంచి కాపాడు దేవా సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. పాపులర్ సింగర్ మంగ్లీ వాయిస్‌తో సాగుతున్న ఈ పాటను కాసర్ల శ్యామ్ రాశారు. డి ఇమ్మాన్ కంపోజిషన్‌లో మంగ్లీ పాడిన ఈ సాంగ్ హీరోహీరోయిన్ల మధ్య సాగే ట్రాక్‌తో ఎమోషనల్‌గా సాగుతోంది. సినిమా ఎలా ఉండబోతుందనే థీమ్‌ను పాట ద్వారా హింట్ ఇచ్చేసి సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు మేకర్స్. కర్ణాటక, తమిళనాడు సరిహద్దులోని చామరాజనగర్, సేలం, ఈరోడ్ లాంటి ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో ఒకేసారి రిలీజ్ కానుంది. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నరసింహ నాయక్ సమర్పణలో తరుణ్ సుధీర్ క్రియేషన్స్, డీఈ ఆర్ట్ స్టూడియోస్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# బీచ్‌లో హాట్‌గా, స్టైలిష్‌గా డీజే టిల్లు భామ.. ఇంతకీ ఎక్కడికెళ్లిందబ్బా..?

డీజే టిల్లు సినిమాలో రాధికా పాత్రతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది నేహా శెట్టి. ఈ సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న నేహాశెట్టి చివరగా విశ్వక్ సేన్ నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంలో నటించింది. కాగా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌ను పక్కన పెట్టేసి సరదాగా షికారు చేసే పనిలో పడింది టిల్లు భామ. సముద్ర తీరంలో విహరిస్తూ బీచ్ అందాలను ఆస్వాదిస్తూ సేద తీరుతుంది. ఇంతకీ ఈ బ్యూటీ ఎక్కడికెళ్లిందనే కదా మీ డౌటు. ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రదేశం మాల్దీవులకు వెళ్లింది నేహాశెట్టి. బీచ్‌లో బికినీలో ఓ వైపు ఎంజాయ్ చేస్తూనే.. మరోవైపు స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌లో మెరిసింది. ఇప్పుడీ స్టిల్స్, వీడియోలు నెట్టింట రౌండప్ చేస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి తర్వాత మరే సినిమాకు సైన్ చేయలేదు.

# రివ్యూస్ బాగుంటేనే సినిమా చూడండి: పరదా డైరెక్టర్

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో వస్తోన్న లేడీ ఓరియంటెడ్ చిత్రం 'పరదా'. ఈ సినిమాకు ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీని విజయ్ దొంకాడ, శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువ నిర్మించారు. తాజాగా హైదరాబాద్‌లో ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ఈవెంట్‌కు హాజరైన దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఆసక్తికర కామెంట్స్ చేశారు. సినిమా రివ్యూలు నచ్చితేనే పరదా మూవీ చూడాలని అన్నారు. ఈ చిత్రంలో దర్శన రాజేంద్రన్, సంగీత ముఖ్య పాత్రలు పోషించారు. ప్రవీణ్ మాట్లాడుతూ.. 'నా రెండు సినిమాలు శుభం, సినిమా బండి ఒక జోనర్ చిత్రాలు. కానీ ఈ సినిమా నాకు పర్సనల్‌గా బిగ్ స్కేల్ ఫిల్మ్. వీడు చిన్న సినిమాలు చేస్తు బతికేస్తాడులే అందరు అనుకుంటారు. కానీ ముగ్గురు స్టార్స్‌తో పక్కా కమర్షియల్ సినిమా తీశా. ఈ చిత్రానికి మంచి పేరు తప్పకుండా వస్తుంది. కానీ పేరు ముఖ్యం కాదు.. డబ్బులు రావాలి. ఇలా జరిగితే ఇలాంటి కంటెంట్ సినిమాలు తీసేందుకు నిర్మాతలు రెడీగా ఉన్నారు. అనుపమకు ఇదొక పెద్ద సోలో ఫిల్మ్. అనుష్కకు అరుంధతిలాగే అనుపమకు కూడా ఒక్క ఛాన్స్ ఇవ్వండి. ఇది తనకు చాలా ఫేవరేట్ మూవీ. థియేటర్లకు వెళ్లి సినిమా చూడండి. రివ్యూలు బాగుంటేనే మా చిత్రాన్ని చూడండి. ఇది నా ఛాలెంజ్' అంటూ మాట్లాడారు. కాగా.. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 22న థియేటర్లలో సందడి చేయనుంది.









# ఈసారి బిగ్‌బాస్‌నే మార్చేశారట.. 'డబుల్ హౌస్.. డబుల్ డోస్' సీజన్-9 ప్రోమో..

హైదరాబాద్: 'ఎప్పుడైనా పాత సిలబస్‌తో కొత్త ఎగ్జామ్ రాస్తావా' అంటూ వెన్నెల కిషోర్‌ను ప్రశ్నిస్తున్నారు నాగార్జున ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న తెలుగు రియాల్టీ షో 'బిగ్‌బాస్'. ఇప్పటివరకూ 8 సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా స్పెషల్ ప్రచార చిత్రాన్ని విడుదల చేసింది. ఇందులో వెన్నెల కిషోర్ హౌస్‌లోకి వెళ్లేందుకు సిద్ధమవగా, సీజన్9లో నాగార్జున చెప్పిన కండీషన్స్ విని ఆయన ఆశ్చర్యపోయారు. 'ఈసారి డబుల్ హౌస్.. డబుల్ డోస్' అంటూ సీజన్‌పై ఆసక్తిని పెంచారు. అంతేకాదు, 'బిగ్‌బాస్‌నే మార్చేశా' అంటూ నాగార్జున ట్విస్ట్ ఇచ్చారు. సెలబ్రిటీలతో పాటు, సామాన్యులకు ఈసారి పెద్ద పీట వేయబోతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే సీజన్9 బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రానుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com